# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 353, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 07 - మార్చి - 2025


## అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్




భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి

మనం వినియోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామన్న ఆర్థికమంత్రి

న్యూఢిల్లీ: భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల అంశం మీద చర్చించేందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో

## విదేశాంగ మంత్రి జైశంకర్ పై లండన్ లో దాడికి ఖలిస్థానీ మద్దతుదారుల యత్నం




నిన్న రాత్రి ఓ అధికారిక కార్యక్రమానికి హాజరైన విదేశాంగ మంత్రి

బయటకు వస్తుండగా ఆయనపై దాడికి యత్నించిన ఖలిస్థానీ మద్దతుదారులు

ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న జైశంకర్

హైదరాబాద్, : భారత్ కు వ్యతిరేకంగా ఖలిస్థాన్‌మద్దతుదారుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. విదేశాల్లో ఉంటున్న ఖలిస్థాన్ మద్దతుదారులు

## రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు.. ఇది చెంప పెట్టులాంటి తీర్పు: బీజేపీ విక్టరీపై కిషన్‌రెడ్డి





తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం

తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని అన్నారాయన

హైదరాబాద్,: తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలతో పాలక పక్షంపై ఉన్న ప్రజా వ్యతిరేకత

## గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది




- అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నాదెండ్ల సమాధానం
- గత ఐదేళ్లలో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేశారని వెల్లడి
- కూటమి ప్రభుత్వం వచ్చిన ఆర్నెల్లలోనే 60 వేల మెట్రిక్ టన్నులు సీజ్ చేశారని వివరణ

## వైఎస్ జగన్‌ను కలిసిన నందీపుర పీఠాధిపతులు



వివరాలు 2లో..


కర్ణాటకలోని నందీపురలో శ్రీ అర్ధనారీశ్వరస్వామి విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

కార్యక్రమానికి జగన్ ను ఆహ్వానించిన పీఠాధిపతులు

జగన్ ను కలిసిన నలుగురు పీఠాధిపతులు

తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కర్ణాటకలోని విజయనగర జిల్లా నందీపుర పీఠాధిపతులు గురువారం

## నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర'లో 200కి చేరిన సేవలు

- వాట్సాప్ గవర్నెన్స్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు
- ఇటీవలే మన మిత్ర పేరిట వాట్సాప్ వేదిక ప్రారంభం
- తొలుత 161 రకాల సేవలతో ప్రారంభం
- ఇప్పుడా సేవల సంఖ్య మరింత పెరిగిన వైనం
- వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే... ఈ ఏడాదే భర్తీ చేస్తాం: మండలిలో నారా లోకేశ్
- శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానం
- వర్సిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- 3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరణ



2లో


**అమరావతి,:** పౌరసేవలను మరింత సులభతరంగా ప్రజలకు అందించేందుకు మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర' దూసుకుపోతోంది. 'మన మిత్ర' పేరిట ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ విజయవంతంగా ప్రజలకు సేవలందిస్తోంది. ఈ ఏడాది జనవరి 30వ తేదీన మంత్రి లోకేశ్ చేతుల మీదుగా దేశంలోనే తొలిసారిగా 161 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రారంభించిన మనమిత్ర...

## వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు: చంద్రబాబు

- దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ
- విశాఖలో కార్యక్రమం హాజరైన చంద్రబాబు
- నారా భువనేశ్వరిని, ట్రస్ట్ నిర్వాహకులను అభినందిస్తున్నాను: సీఎం చంద్రబాబు
- విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సొంత భవన నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నారా భువనేశ్వరి, ట్రస్ట్ సిబ్బంది
- ట్వీట్ చేసిన చంద్రబాబు



వివరాలు 2లో..


అమరావతి,: దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమం విశాఖలో జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు తన ప్రసంగంలో వెంకయ్యనాయుడు

## పోసానిపై తొందరపాటు చర్యలు వద్దన్న ఏపీ హైకోర్టు




క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు

తనపై నమోదైన కేసులు కొట్టివేయాలంటూ పోసాని పిటిషన్

విశాఖ, చిత్తూరు జిల్లాల్లో నమోదైన కేసులపై కీలక వ్యాఖ్యలు

**అమరావతి,:** ప్రముఖ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన ఐదు కేసులను కొట్టివేయాలంటూ

## 'ఇది మోసపూరిత బడ్జెట్.. చంద్రబాబు చేతులెత్తేశారు'



2లో


- ప్రజాస్వామ్య విరుద్ధంగా చంద్రబాబు వ్యాఖ్యలు
- పవన్ అధికారాన్ని వదిలేసి ప్రతిపక్ష హోదా తీసుకో..
- మాది పోరాటం చేసి, రాటు తేలిన రాజకీయ పార్టీ

తాడేపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబుది మోసపూరిత బడ్జెట్ అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. చంద్రబాబు ఏ విధంగా ప్రజల్ని

## లగచర్ల, హకీంపేట భూసేకరణపై హైకోర్టులో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ




లగచర్ల భూసేకరణపై స్టే విధించిన హైకోర్టు

లగచర్ల, హకీంపేటలో భూసేకరణ చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు

తదుపరి విచారణను వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, :** లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. లగచర్ల, హకీంపేటలో

## ఎమ్మెల్సీ ఫలితాలతో రూటు మార్చిన రేవంత్..!!

- ఈ నెల 10 నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ పైన ప్రభుత్వం ఆలోచన
- ఎమ్మెల్సీ ఫలితాలతో కొత్త సమీకరణాలు తెర మీదకు
- ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం
- బీజేపీ సీటు గెలవటం తో భవిష్యత్ కార్యాచరణ పైన ఫోకస్
- రాజకీయంగానూ మంత్రు లకు సీఎం రేవంత్ దిశా నిర్దేశం



2లో


హైదరాబాద్,: తెలంగాణ రాజకీయం అనూహ్య టర్న్ తీసుకుంటోంది. అనూహ్య పరిణామాలు చోట చేసుకుంటు న్నాయి. ఎమ్మెల్సీ ఫలితాలతో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. ఈ ఫలితాలతో సీఎం రేవంత్ అలర్ట్ అయ్యారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ సీటు కోల్పోవటంతో..భవిష్యత్ పైన ఫోకస్ చేసారు.

## త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై శ్రీధర్ బాబు




- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని ఓడించాయన్న మంత్రి
- ఆ పార్టీల మధ్య ఫెవికాల్ బంధం ఉందన్న శ్రీధర్ బాబు
- బీజేపీ, బీఆర్ఎస్ కలయిక వారి పతనానికి తొలి అడుగు అన్న మంత్రి

**హైదరాబాద్, :** త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తాము బీజేపీకి ఎన్నో రిటర్న్ గిఫ్టులు ఇచ్చామని,

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM ప్రతి అక్షరం..ప్రజా సమరం......!
శుక్రవారం - 07 - మార్చి - 2025

## అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల అంశం మీద చర్చించేందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో ఆయన చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. భారత్ ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, వివిధ సంఘాల నుండి సలహాలు, సూచనలను తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేర్పులు చేస్తామని స్పష్టం చేశారు. బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత గడువు ఉంటుందని, పార్లమెంటు తిరిగి ప్రారంభమయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుందని గుర్తుచేశారు. ఆ తర్వాతే ఆమోదస్తామని తెలిపారు. అవసరమైన అభిప్రాయాలు, సూచనలు వస్తే సవరణలు చేసి ఆమోదిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలను నిర్మిస్తోందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. మనం ఉపయోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామని తెలిపారు. కారును కొనుగోలు చేసిన వారే పన్నులు చెల్లిస్తారని, కొనుగోలు చేయని వారు పన్ను చెల్లించరని తెలిపారు. రోడ్డును వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారని తెలిపారు. ఉపయోగించుకునే వాటికి పన్నులు చెల్లిస్తేనే రోడ్లు నిర్మించగలమని అన్నారు.

## విదేశాంగ మంత్రి జైశంకర్ పై లండన్ లో దాడికి ఖలిస్థానీ మద్దతుదారుల యత్నం

హైదరాబాద్, : భారత్ కు వ్యతిరేకంగా ఖలిస్థాన్‌మద్దతుదారుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. విదేశాల్లో ఉంటున్న ఖలిస్థాన్ మద్దతుదారులు భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. తాజాగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ లండన్ పర్యటనలో ఖలిస్థానీ సానుభూతిపరులు రెచ్చిపోయారు. ఆయనపై దాడికి యత్నించారు. అయితే వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ నెల 4న జైశంకర్ లండన్ పర్యటనకు వెళ్లారు. ఐదు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగనుంది. నిన్న రాత్రి లండన్ లోని ఛాతమ్ హౌస్ లో జరిగిన అధికారిక సమావేశాలకు ఆయన హాజరయ్యారు. సమావేశం ముగిసిన తర్వాత బయటకు వచ్చిన సమయంలో ఖలిస్థానీ అనుకూలురు ఖలిస్థానీ జెండాలను ప్రదర్శిస్తూ భారత్ కు, విదేశాంగ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంతలో గుంపులోని ఒక వ్యక్తి భారత జెండాను పట్టుకుని జైశంకర్ కారు సమీపంలోకి వచ్చి, మన జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. దీంతో అప్రమత్తమైన లండన్ పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు.. ఇది చెంప పెట్టులాంటి తీర్పు: బీజేపీ విక్టరీపై కిషన్‌రెడ్డి

హైదరాబాద్,: తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలతో పాలక పక్షంపై ఉన్న ప్రజా వ్యతిరేకత బయటపడిందని, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని అన్నారాయన. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధారణ విషయమేమీ కాదు. ఇది బీజేపీ సాధించిన సమిష్టి విజయం. తెలంగాణలో పాలకులు మారినా.. మార్పు రాలేదు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 37 శాతం మంది బీజేపీని ఆదరించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులు, విద్యావంతులు బీజేపీకి అండగా నిలిచారు. కాంగ్రెస్‌కు, రేవంత్‌కు చెంప పెట్టులాంటి తీర్పు ఇచ్చారు. రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత అర్థమైంది. తెలంగాణ ప్రజలు బీజేపీ ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం పక్కా" అని అన్నారాయన. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన అంజిరెడ్డి సాక్షితో మాట్లాడుతూ.. ఈ విజయం బీజేపీ కార్యకర్తలందరిదని అన్నారు. కిషన్ రెడ్డి, సంజయ్ తో పాటు, అందరి సహకారంతో ఈ విజయం సాధించాం. మేము ఊహించినట్టే విజయం దక్కింది. మండలిలో ఉద్యోగుల సమస్యలపై గళం విప్పుతా" అని అన్నారు. సాక్షి టీవీతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఇది బీజేపీ కార్యకర్తల విజయం. కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి చెంపపెట్టు ఈ విజయం. తెలంగాణాలో బీజేపీ బలపడుతుందనేందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల విజయాలు నిదర్శనం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైనా ఈ విజయం ప్రభావం తప్పకుండా ఉంటుంది అని అన్నారు.

## లగచర్ల, హకీంపేట భూసేకరణపై హైకోర్టులో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

**హైదరాబాద్, :** లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. లగచర్ల, హకీంపేటలో భూసేకరణ చేయవద్దంటూ హైకోర్టు స్టే విధించింది. భూసేకరణను ఆపేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిమిత్తం భూసేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును స్థానిక రైతులు వ్యతిరేకించారు. భూసేకరణపై రైతుల అభిప్రాయం తీసుకునేందుకు కలెక్టర్ లగచర్లకు వెళ్లిన సమయంలో దాడి కూడా జరిగింది. కలెక్టర్ మీద దాడికి సంబంధించి అరెస్టులు కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో లగచర్లలో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారించిన న్యాయస్థానం స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. హకీంపేట భూసేకరణ నోటిఫికేషన్‌ను శివకుమార్ అనే వ్యక్తి హైకోర్టులో సవాల్ చేశారు. భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరారు. నోటిఫికేషన్‌ను రద్దు చేసేంత వరకు స్టే విధించాలని కోరారు. ప్రభుత్వం గత ఏడాది నవంబర్ 29న భూసేకరణపై నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇక్కడ ఇండస్ట్రియల్ పార్కు కోసం 351 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడం లేదంటూ పిటిషనర్ కోర్టుకు తెలిపారు.

## త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై శ్రీధర్ బాబు

**హైదరాబాద్, :** త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తాము బీజేపీకి ఎన్నో రిటర్న్ గిఫ్టులు ఇచ్చామని, త్వరలో మరొకటి ఇస్తామని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని ఓడించాయని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఫెవికాల్ బంధం ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అది మరోసారి వెల్లడైందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలవడమనేది వారి పతనానికి తొలి అడుగు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవడానికి బీఆర్ఎస్ బాగా శ్రమించిందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి తమకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో రంజాన్ గిఫ్ట్ ఇచ్చిందని భావిస్తే, త్వరలో తామూ ఇస్తామని వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతిచ్చిన రవీందర్ సింగ్‌కు వచ్చిన ఓట్లు ఆయనకు వ్యక్తిగతంగా వచ్చినవే అన్నారు.

రెండు పార్టీలు కలిసి ఓడించాయి: పొన్నం ప్రభాకర్

బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. అభ్యర్థిని పెట్టకుండా బీఆర్ఎస్... బీజేపీతో కుమ్మక్కైందని మండిపడ్డారు. కేటీఆర్, హరీశ్ రావు నియోజకవర్గాల్లో జరిగిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు ఎవరికి ఓటేశారో చెప్పాలని నిలదీశారు. ఈ ఓటమిని తాము సమీక్షించుకుంటామని అన్నారు.

## గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది

**అమరావతి,:** శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే..... కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసిందని చెప్పారు. అంతేకాకుండా వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు. "రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76,854 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది. ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ పర్యాయాలు అరెస్ట్ చేశారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయి. బియ్యంతో పాటు 512 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలో 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం జప్తు చేశారు. ఇందులో 25 వేల 386 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 13 సంస్థలపై కేసు నమోదైంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికీ రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే వాళ్లు ఉన్నారు. త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం" అని నాదెండ్ల వివరించారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన నందీపుర పీఠాధిపతులు

భూమిపూజకు ఆయనను ఆహ్వానించారు. ఏప్రిల్ 30న నందీపురలో ప్రపంచంలోనే ఎత్తయిన 108 అడుగుల శ్రీఅర్ధనారీశ్వరస్వామి విగ్రహానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. వైఎస్ జగన్‌కు పీఠాధిపతులు శ్రీ డా.మహేశ్వర స్వామీజీ (నందీపుర పుణ్యక్షేత్రం), శ్రీ ష.బ్ర. పంచాక్షరి శివాచార్య స్వామీజీ (హీరే మఠం, బెన్నిహళ్ళి), శ్రీ జడేశ్వర తాత (శక్తి పీఠం, వీరాపుర), శ్రీ కృష్ణపాద స్వామీజీ (భుజంగ నగర్, సండూర్) ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎంఎల్‌సీ డాక్టర్ ఎ.మధుసూదన్, రామచైతన్య (ఫౌండర్, అర్ధనారీశ్వర ఫౌండేషన్), వీరేష్ ఆచార్య (కో-ఫౌండర్, అర్ధనారీశ్వర ఫౌండేషన్) పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఫలితాలతో రూటు మార్చిన రేవంత్..!!

మొదటి పేజి తరువాయి



ఈ ఫలితాలతో సీఎం రేవంత్ అలర్ట్ అయ్యారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ సీటు కోల్పోవటంతో..భవిష్యత్ పైన ఫోకస్ చేసారు. రూటు మార్చారు. అందులో భాగంగా కొత్త నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తున్నారు. ఈ రోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేయనున్నారు. తెలంగాణ మంత్రివర్గ భేటీ ఈ రోజు జరగనుంది. వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాల వేళ ఈ భేటీ కీలకంగా మారుతోంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణ పైన ఈ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 10 నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ పైన ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ సమావేశంలో అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఇక.. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమిషన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్.. ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. అదే సమయంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు జరపాలా, బడ్జెట్ సెషన్‌లోనే బిల్లులు ప్రవేశపెట్టాలా అనే విషయంపై కేబినెట్‌లో స్పష్టత రానుంది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీలో ప్రధానితో భేటీ అయ్యారు. ఆ సమయంలో ప్రధాని నుంచి వచ్చిన స్పందన గురించి మంత్రులతో రేవంత్ వివరించనున్నారు. ఏపీతో నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. హెచ్ఎండీఏ విస్తరణ పైన ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. అధికారిక అజెండా తరువాత రాజకీయ అంశాల పైన చర్చ జరిగే అవకాశం ఉంది. తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ సీటు ఓడిపోయింది. మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్య లో ఉన్నా సిట్టింగ్ సీటు కోల్పోవటాన్ని సీఎం రేవంత్ సీరియస్ గా తీసుకున్నారు. అనూహ్యంగా బీజేపీ సీటు గెలవటం తో భవిష్యత్ కార్యాచరణ పైన ఫోకస్ చేసారు. ఇక, బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టే బిల్లులు.. బడ్జెట్ ముహూర్తం పైన నిర్ణయం తీసుకోనున్నారు. రాజకీయంగానూ మంత్రు లకు సీఎం రేవంత్ దిశా నిర్దేశం చేయనున్నారు.

## నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర'లో 200కి చేరిన సేవలు

మొదటి పేజి తరువాయి




ఈ ఏడాది జనవరి 30వ తేదీన మంత్రి లోకేశ్ చేతుల మీదుగా దేశంలోనే తొలిసారిగా 161 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రారంభించిన మనమిత్ర... కేవలం 50 రోజుల్లోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయిని అందుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనంగా చెప్పొచ్చు. గత ఏడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మంత్రి లోకేశ్ మెటా ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం తరపున ఒప్పందం చేసుకున్నారు. ఇటీవల టెన్త్, ఇంటర్ విద్యార్థుల తమ హాల్ టిక్కెట్లను సైతం వాట్సాప్ ద్వారా పొందగలిగారు. ప్రజలు వివిధ రకాల పౌరసేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన మిత్ర నెం. 9552300009 కు వాట్సాప్ సందేశం పంపడం ద్వారా ప్రస్తుతం 200 రకాల పౌర సేవలను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అందులో విద్య, దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల సేవలు కూడా ఉన్నాయి. విద్యుత్తు బిల్లులు, పన్నుల చెల్లింపుల వంటి సేవలతో పాటుగా దేవాలయాల్లో దర్శనాలు, వసతి గదుల బుకింగ్, విరాళాల సమర్పణకు ఇది ఉపయోగపడుతోంది. అలాగే పర్యాటక ప్రదేశాల సమాచారం, టికెట్ బుకింగ్ వంటివి ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈజీగా చేసుకోవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ రికార్డులు, ఆదాయ ధ్రువీకరణ వంటి సర్టిఫికెట్లు కూడా సులభంగా పొందొచ్చు. అధునాతన సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు పౌరసేవలను ఇంటిముంగిటికే తీసుకెళ్లడం విప్లవాత్మకమైన పరిణామం.

వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే... ఈ ఏడాదే భర్తీ చేస్తాం: మండలిలో నారా లోకేశ్

**అమరావతి,:** విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య, ఉద్యోగుల వివరాలు, ఖాళీల భర్తీ, యూనివర్సిటీల అభివృద్ధిపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీల్లో ఖాళీలు ఉన్నమాట వాస్తవమేనని తెలిపారు. ఈ ఏడాది ఖాళీలన్నీ భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఆ ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. "ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ విషయానికి వస్తే పరిశ్రమ నిపుణులతో ప్రాక్టీషనర్స్ పాఠాలు చెబితే బాగుంటుందని భావిస్తున్నాం. అక్రిడేషన్, క్వాలిటీ అస్యూరెన్స్ కూడా చాలా అవసరం. అది కూడా తీసుకువస్తున్నాం. ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్, కెపాసిటీ బిల్డింగ్, వారికి కావాల్సిన ఇంటర్నేషనల్ ఎక్స్ పోజర్ విజిట్ వంటివన్నీ ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. డిజిటల్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ చేస్తాం. బడ్జెట్ లో కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు రూ.2వేల కోట్లు కేటాయించడం జరిగింది. మౌలికవసతులు, పరిశోధనల కోసం ఆ నిధులను ఖర్చుపెడతాం. కేంద్ర కూడా అనేక కార్యక్రమాల కింద విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయిస్తోంది. వాటిని జతపరచి కార్యక్రమాలు చేపడతాం. విశ్వవిద్యాలయాల్లో నియామకాల అంశం కూడా కోర్టులో ఉంది. దీనిపై ఏజీతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. విశ్వవిద్యాలయాల్లో 4,330 శాంక్షన్ పోస్టులు ఉంటే కేవలం 1,048 పోస్టులు భర్తీ చేశారు. 3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తాం. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ లో ఏపీ 9వ స్థానంలో ఉంది. 3 వ స్థానానికి తీసుకురావాలనేది లక్ష్యం. క్యూఎస్ ర్యాంకింగ్ లో టాప్-100లో ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని అన్నారు.

## వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఈ కార్యక్రమంలో చంద్రబాబు తన ప్రసంగంలో వెంకయ్యనాయుడు గురించి ప్రస్తావించారు. "1978లో నేను, వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేలుగా మొదటిసారి గెలిచాం. అప్పటికీ ఇప్పటికీ ఆయన పవర్ తగ్గలేదు... పంచులు పెరుగుతున్నాయి. ఎప్పుడూ అచ్చతెలుగులో మాట్లాడుతుంటారు. చిన్న కుటుంబంలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి అయ్యారు" అని వివరించారు. "గీతం యూనివర్సిటీని గత ప్రభుత్వ హయాంలో కూల్చాలని చూశారు. ఎంవీవీస్ మూర్తి ఒక చరిత్ర సృష్టించారు. గీతం యూనివర్సిటీని ఎందుకు నెలకొల్పాల్సి వచ్చిందని ఒకసారి అడిగాను. విజయవాడ సిద్ధార్థ కాలేజీలో మా రెండో అబ్బాయికి సీటు ఇవ్వలేదు... అందుకే వారికంటే మంచి విద్యా వ్యవస్థను పెడతాను అని ఛాలెంజ్ చేసి గీతం యూనివర్సిటీని పెట్టానని ఆయన నాకు చెప్పారు'" అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

నారా భువనేశ్వరిని, ట్రస్ట్ నిర్వాహకులను అభినందిస్తున్నాను: సీఎం చంద్రబాబు

నారా భువనేశ్వరి నేతృత్వంలోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ విజయవాడ కేంద్రంగా తన సేవలను మరింత విస్తరించనుంది. ఈ క్రమంలో నేడు విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ట్రస్ట్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఇది మరో మైలురాయి అని నారా భువనేశ్వరి అభివర్ణించారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. పేదలకు, అభాగ్యులకు సాయం అందించే మహోన్నత లక్ష్యంతో పనిచేస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ నేడు విజయవాడలో సొంత భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్న వేళ నారా భువనేశ్వరిని, ట్రస్ట్ నిర్వాహకులను అభినందిస్తున్నానని తెలిపారు. "28 ఏళ్ల కిందట స్థాపించిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కోట్లాది మందిని విపత్కర పరిస్థితుల్లో ఆదుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకోవడమే కాకుండా, బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎన్నో ప్రాణాలను నిలబెడుతున్న ఎన్టీఆర్ ట్రస్ట్... సేవా కార్యక్రమాలు చేసేవారికి స్ఫూర్తినిస్తోంది. తలసేమియా బాధిత పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటున్న ఎన్టీఆర్ ట్రస్ట్ తన సేవలను విస్తరించే క్రమంలో జరిగిన నేటి నూతన భవన శంకుస్థాపన సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజ్ మెంట్ కు, సిబ్బందికి, దాతలకు అభినందనలు తెలుపుకుంటున్నాను" అని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## 'ఇది మోసపూరిత బడ్జెట్.. చంద్రబాబు చేతులెత్తేశారు'

మొదటి పేజి తరువాయి



తాడేపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబుది మోసపూరిత బడ్జెట్ అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. చంద్రబాబు ఏ విధంగా ప్రజల్ని మోసం చేస్తున్నారనే విషయాన్ని తమ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ ఆధారాలతో బయటపెట్టారన్నారు. ఈరోజు(గురువారం) చంద్రబాబు మోసపూరిత బడ్జెట్ పై వైఎ?స్సార్ సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి.. ' సూపర్ సిక్స్ సహా 143 హామీలు అమలు చేయలేక చంద్రబాబు చేతులెత్తేశారు. జగన్ రూ. 14 లక్షల కోట్లు అప్పు చేసినట్లు చంద్రబాబు విష ప్రచారం చేశారు. చివరకు గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర అప్పు రూ. 6 లక్షల కోట్లే అని తేల్చారు. అంటే ఇచ్చిన హామీల అమలను ఎగ్గట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఆడబిడ్డ నిధి కింద చంద్రబాబు రూ. 36 వేల కోట్లు ఎగ్గొట్టారు.

ప్రజాస్వామ్య విరుద్ధంగా చంద్రబాబు వ్యాఖ్యలు

నిరుద్యోగులకు రూ.52 వేల కోట్లు బకాయి పెట్టారు. తల్లికివందనం కింద రూ.13,050 కోట్లు అవసరమైతే రూ.8 వేల కోట్లి మాత్రమే కేటాయించారు. అంటే ఇది ఎగ్గొట్టే ఉద్దేశం కాదా? , అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల కోట్లు ఇవ్వలేదు. ఎస్సీ ఎస్టీ మహిళలకు రూ. 45 వేల కోట్లు ఎగ్గొట్టారు. దీపం పథకం కింద అరకొర నిధులే కేటాయించారు. పెన్షన్ కూడా ఇప్పటికే 4 లక్షల మందికి కట్ చేశారు . అమరావతి అద్భుతదీపం అన్నారు. వేల కోట్లు అప్పు తెచ్చి కడుతున్నారు. టీడీపీ వారికి తప్ప ఇంకెవరికీ పనులు చేయవద్దంటూ ప్రజాస్వామ్య విరుద్ధంగా మాట్లాడారు. ఆయన మాటలు చూస్తుంటే చంద్రబాబు బుర్ర పని చేయటం లేదనిపిస్తోంది.

పవన్ అధికారాన్ని వదిలేసి ప్రతిపక్ష హోదా తీసుకో..

పవన్ కళ్యాణ్ అధికారాన్ని వదిలేసి ప్రతిపక్ష హోదా తీసుకోవాలి. జగన్ ఎవరి దయాదాక్షణ్యంతో రాజకీయాలలోకి రాలేదు. ఢిల్లీ కోటని ఢీకొట్టి మరీ వచ్చారు. లోకేష్ లాగా తన తండ్రిని అడ్డం పెట్టుకుని రాజకీయాల్లోకి రాలేదు. చంద్రబాబు అంత నీచుడు, 420 మరెవరూ లేరని ఎన్టీఆర్, హరికృష్ణ, నారా రామ్మూర్తి ఆత్మలు ఘోషిస్తున్నాయి. లోకేష్ చేస్తున్న దుర్మార్గాలకు ఈసారి ఘోర ఓటమి తప్పదు. నాదెండ్ల మనోహర్ బియ్యం దొంగ, లంచాల కోరు. పీడిఎస్ బియ్యం అమ్ముకుంటున్న దొంగ నాదెండ్ల మనోహర్. తనిఖీల పేరుతో బెదిరించి కోట్లకు కోట్లకు వసూలు చేస్తున్నారు.

మాది పోరాటం చేసి, రాటు తేలిన రాజకీయ పార్టీ

సూపర్ సిక్స్ హామీల అమలుకు రూ.79,876 కోట్లు అవసరమా? కాదా?, మరి మీరు కేటాయించినది ఎంత? అనేదానికి సమాధానం చెప్పాలి. పవన్ కళ్యాణ్ మీద కాపులు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఎంతోమంది బీసీలు, కాపులను వదిలేసి తన అన్నకు పదవులు ఇవ్వటం కరెక్టు కాదు. నమ్ముకున్న వారిని నట్టేట ముంచవద్దని పవన్ కళ్యాణ్ ని కోరుతున్నాను. చంద్రబాబు కుట్రల మీద దగ్గుబాటి వెంకటేశ్వరరావు గతంలో పుస్తకం రాశారు. ఇప్పుడు ఇద్దరూ ఒకే వేదిక మీదకు వచ్చారు. మా పార్టీ నేతలపై పెట్టే అక్రమ కేసులు నిలపడవు. సోనియా గాంధీ ఎన్ని కేసులు పెట్టినా జగన్ నిలపడ్డారు. మాది పోరాటం చేసి, రాటు తేలిన రాజకీయ పార్టీ. ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటానికి మేము సిద్ధమే. బూతులు తిట్టే అయ్యన్నపాత్రుడు స్పీకర్ అంట' అని ధ్వజమెత్తారు.

## పోసానిపై తొందరపాటు చర్యలు వద్దన్న ఏపీ హైకోర్టు



**అమరావతి,:** ప్రముఖ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన ఐదు కేసులను కొట్టివేయాలంటూ పోసాని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై గురువారం నాడు కోర్టు విచారణ జరిపింది. చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్ తో పాటు వారి కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసానిపై ఆదోని పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. పోసానిపై విశాఖ, చిత్తూరు జిల్లాల్లో నమోదైన కేసులకు సంబంధించి తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ పోలీసులను ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈమేరకు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అదేవిధంగా పోసానిపై ఆదోని పోలీసుల పీటీ వారెంట్ అమలైనందున పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. పాతపట్నం, అనంతపురం పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో విచారణను కోర్టు మధ్యాహ్నానికి వాయిదా వేసింది. పోసాని కృష్ణ మురళిపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో 17కు పైగా కేసులు నమోదయ్యాయి. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి పోలీసులు పోసానిని ఫిబ్రవరి 26న అరెస్ట్ చేశారు. అనంతరం రైల్వే కొడూరు మేజిస్ట్రేట్ రిమాండ్ విధించడంతో రాజంపేట సబ్ జైలుకు తరలించారు. నరసరావుపేట పోలీసులు పీటీ వారెంట్ తో పోసానిని రాజంపేట సబ్ జైలు నుంచి అదుపులోకి తీసుకున్నారు. సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరచగా పోసానికి కోర్టు ఈ నెల 13 వరకు రిమాండ్ విధించింది. ప్రస్తుతం పోసాని కృష్ణమురళి కర్నూలు జిల్లా జైలులో ఉన్నారు.

## క్లీన్ చిట్ వచ్చింది... ఇక దూసుకెళతా: కిరణ్ రాయల్




**అమరావతి,:** తిరుపతి జనసేన ఇన్చార్జిగా ఉన్న కిరణ్ రాయల్ ను... పార్టీ హైకమాండ్ తాత్కాలికంగా పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. లక్ష్మీ రెడ్డి అనే మహిళ... కిరణ్ రాయల్ తనను మోసం చేశాడని, రూ.1.20 కోట్లు ఎగ్గొట్టాడని ప్రెస్ మీట్ పెట్టడంతో జనసేన పార్టీ విచారణకు ఆదేశించింది. అయితే, లక్ష్మీరెడ్డి కొన్నిరోజుల కిందట మళ్లీ మీడియా ముందుకు వచ్చి... కిరణ్ రాయల్ తో తనకు గొడవలేమీ లేవని, అన్నీ సర్దుబాటు అయ్యాయని యూటర్న్ తీసుకుంది. తన ఇబ్బందులను కొందరు రాజకీయాల కోసం వాడుకున్నారని ఆమె వాపోయింది. ఇక, తనపై వచ్చిన ఆరోపణలు వీగిపోవడంతో కిరణ్ రాయల్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా ముందుకు వచ్చిన ఆయన... తనకు క్లీన్ చిట్ వచ్చిందని, ఇక నేషనల్ హైవేపై దూసుకెళ్లినట్టు దూసుకెళతా అని ఆనందంగా చెప్పారు. ఇప్పటివరకు జరిగిన పరిణామాలన్నీ తన మంచికే జరిగాయని భావిస్తానని అన్నారు. ఎవరు ఎలాంటి వారో తెలిసిందన్నారు. తనకు, లక్ష్మీ రెడ్డికి మధ్య ఆర్థిక లావాదేవీలు మాత్రమే ఉన్నాయని, ఆమెను అడ్డంపెట్టుకుని తనను తొక్కేయాలని ప్రయత్నించారని కిరణ్ రాయల్ ఆరోపించారు. ఆమెకు ఆర్థికంగా ఆశచూపారని, ఆమె కొడుకులను కూడా బెదిరించారని వివరించారు. అయితే, ఈ వ్యవహారంలో తాను ఏ తప్పు చేయలేదని కొందరు నమ్మారని, తనకు అది చాలని అన్నారు. జీవితంలో ఇద్దరికి రుణపడి ఉంటానని... ఒకరు పవన్ కల్యాణ్, రెండు మీడియా అని వెల్లడించారు. నేను ఎలాంటి తప్పుడు పని చేయలేదని తెలిసే పవన్ కల్యాణ్ విచారణ జరపమన్నారు అని కిరణ్ రాయల్ చెప్పుకొచ్చారు. ఇక, తనపై కుట్ర చేసిన వాళ్లెవరన్నది ఆధారాలతో సహా పవన్ ముందుంచుతానని తెలిపారు.

## త్వరలో జరుగుతున్న ఎమ్మెల్సీ లలో గౌడ కులానికి ఒకటి కేటాయించాలి జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్




శుభోదయం న్యూస్, గుంటూరు జిల్లా: జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం తెనాలిలో జరిగిన సమావేశంలో త్వరలో జరుగు ఎమ్మెల్యే కోటాలో జరిగే ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు చేసే విషయంలో కూటమి ప్రభుత్వం గౌడ కులానికి ఒకటి కేటాయించాలని,జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి ఎన్టీ రామారావు స్ఫూర్తితో ఎక్కువ గౌడ కులస్తులందరూ కూడా తెలుగుదేశం పార్టీకి వెన్నంటుగా ఉండి ఎన్నో సంవత్సరాలుగా పార్టీలో ఉండి పార్టీ కోసం కష్టపడి పని చేసిన వ్యక్తులకు ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కూటమి నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశ రంగనాథ్ గౌడ్, బాపట్ల జిల్లా అధ్యక్షులు మోరుపాకుల లక్ష్మణస్వామి గౌడ్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కమటం వెంకట సుబ్బయ్య గౌడ్, పోరుమామిళ్ల శ్రీను గౌడ్ జై గౌడ్ ఉద్యమం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారోత్సవ కరపత్రాల అవిష్కరణ



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: చరిత్రలో మహిళా చైతన్య ఉద్యమాల నుండి పాఠాలు నేర్చుకోవడం జెవివి మహిళా నేతలుపరమేశ్వరి దేవరకొండ పద్మవెంకటేశ్వరమ్మ రాహేలు.ఆకాశంలో సగం ఆవనిలో సగం వివిధ కేంద్రాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహణ.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వెదుళ్ళపల్లి పరిసర గ్రామాల సమాఖ్య అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం, ఝాన్సీ రాణి కళా వేదిక, వెదుళ్ళపల్లి పరిసర గ్రామాల సమాఖ్య ఆధ్వర్యంలో ఊరురా జన విజ్ఞానం రాష్ట్ర కార్యాలయం వెదుళ్ళపల్లి చైతన్య భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారోత్సవ కరపత్రాలను డి ఎం హెచ్ ఓ ఆఫీస్ బాపట్ల హెల్త్ ఎడ్యుకేటర్ పరమేశ్వరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్స్ దేవరకొండ పద్మ లు సంయుక్తంగా అవిష్కరించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ముందుగా ఈ సమావేశానికి బేతపూడి ఏఎన్ఎం గోన వెంకటేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. మార్చి 8వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వెదుళ్ళపల్లి పరిసర పరిసర గ్రామాల సమాఖ్య అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన మహిళలందరూ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీపడి పనిచేయడం ద్వారానే ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఆకాశంలో సగం అవనిలో సగంవివిధ కేంద్రాలలో చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆధునిక కాలంలో జీవిస్తున్న మనకు అన్ని రంగాలలో మహిళా పురోగతి ఉన్నప్పటికీ ఇంకా అనేక రంగాలలో సంశయాలు మహిళలపై వివక్షత అత్యాచారాలు పూర్వం సంఘసంస్కర్తలు రాజ్యాంగ పరమైన రక్షణాలు ఉండేయి అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో వెదుళ్ళపల్లి ఏఎన్ఎం జంగం శేషు కుమారి, దీనమ్మ, అరుణ, ఆశాలు రాహేలు సుమలత వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గూడూరి ఎరిక్షన్ బాబు.



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల గ్రామం మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు వెచ్చా హరగోపాల్ కుమార్తె వివాహ మహోత్సవంలో గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఈ కార్యక్రమంలో వెచ్చ హరగోపాల్ దంపతులు దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మాబు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జి గాలేయ్య నాయక్ జనసేన పార్టీ మండల కన్వీనర్ కేతి మురళి చిట్టి శివారెడ్డి ఈ దేవయ్య పుల్లలచెరువు మండలం నాయకులు సింగ బుసి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సుందరయ్య కాలనీవాసులు పలు సమస్యలపై ఫిర్యాదులు



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం పత్రికా ప్రకటన....నీళ్ల ట్యాంకరు ఒక్కొక్కటి 700 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేస్తున్న చెంచు గిరిజనులు. పట్టించుకోని పెద్ద దోర్నాల పంచాయతీ అధికారులు... బిందె నీరు దొరకక పరుగులు తీస్తున్న చెంచు గిరిజనులు.... పంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన చెంచు గిరిజనులు, దళితులు..... పెద్ద దోర్నాల మండల కేంద్రమైన పెద్దదోర్నాల గ్రామంలో ని సుందరయ్య కాలనీలో చెంచు గిరిజనులు, దళితులు అధిక సంఖ్యలో ఉన్నారు. వారు నివాసం ఉంటున్న వీధులకు నీరు సరఫరా కాకపోవడంతో గత నాలుగు నెలల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యంలో ఈరోజు సుందరయ్య కాలనీ కి చెందిన చెంచు గిరిజనులు, దళితులు పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా కు హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు. ... గత నాలుగు నెలలుగా చెంచు గిరిజనులకు బిందె నీరు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఒక్కో ట్యాంకరు 700 రూపాయలు వెచ్చించి, కూలీ పనులు చేసుకొని మిగిల్చుకున్న పిల్లల నోటికాడి డబ్బును నీటి కోసం ఖర్చు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితిలో వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా పెడచెవిన పెట్టడం జరుగుతుంది అన్నారు. గత్యంత రాం లేని పరిస్థితిలో గిరిజనులు ఈరోజు పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. వెంటనే సుందరయ్య కాలనీకి మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని, చెంచు గిరిజనుల నీటి కష్టాలను అధికారులు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు.పంచాయతీ కార్యాలయం ముందు అధికారుల మొండి వైఖరి నశించాలని, గిరిజనుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, నాలుగు నెలలుగా నీరు సరఫరా కాకున్నా చోద్యం చూస్తున్న అధికారులపై వెంటనే విచారణ జరిపించాలని, కాలనీలో మంచినీరు, వీధి దీపాలు, విద్యుత్ సౌకర్యం, మురుగు కాలువలు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈరోజు సాయంత్రం లోపు మంచినీటి సమస్యను పరిష్కారం చేస్తామని పంచాయతీ కార్యదర్శి



శివకోటేశ్వరావు హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. అనంతరం దళితులు గిరిజనులు విద్యుత్ కార్యాలయం (33/11.%ఖు%) వద్దకు వెళ్లి విద్యుత్తు ఏఈ గారికి సుందరయ్య కాలనీలోని కరెంటు కష్టాల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన అసిస్టెంట్ ఇంజనీర్ సుందరయ్య కాలనీ సందర్శించి విద్యుత్తు స్తంభాలకు వైర్లు లేని విషయాన్ని గమనించడం, చెంచు గిరిజనులను సమస్యల గురించి విచారించి, సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలో సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, సిపిఎం సుందరయ్య కాలనీ నాయకులు గోన దావీదు, శీలం ఏసేబు, పానుగంటి పిచ్చయ్య, తదితరులు ఆందోళన కార్యక్రమానికి నాయకత్వం వహించారు. చెంచు గిరిజనులు కుడుముల బయన్న, ఈదర మల్లయ్య ,బి. ఈరమ్మ, కె.బయన్న, బి.వెంకటేశం, కుడుముల మంతన్న తదితరులు ఉన్నారు.

## హాస్టళ్ళను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎరిక్షన్ బాబు, మరమ్మతుల పనుల పరిశీలన




దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల పట్టణంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మరియు బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల కూటమి ప్రభుత్వం ద్వారా చేస్తున్న మరమ్మతుల పనులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులలో నాణ్యత తగ్గకుండా చర్యలు తీరుకోవాలని అధికారులను కోరారు. రెండు హాస్టళ్లకు 30 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అనంతరం విద్యార్థులతో ఎరిక్షన్ బాబు గారు ముచ్చటించారు. హాస్టళ్ళలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, నాణ్యమైన భోజనం ప్రతి ఒక్కరికి అందాలని తెలిపారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, మరియు తెలుగుదేశం పార్టీ దోర్నాల మండలం కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి టి న్ టి యు సి రాష్ట్ర ప్రధాన అధ్యక్షుడు బట్టు సుధాకర్ రెడ్డి మరియు ప్రకాశం జిల్లా టి ఎన్ టి యు సి ప్రధాన అధ్యక్షుడు ఈదర మల్లయ్య షేక్ మాబు ఒంటరు రాఘవ మరియు టిడిపి కూటమి నాయకులందరూ పాల్గొన్నారు.

## విలేకరుల పేరుతో బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం : టౌన్ సీఐ రాంబాబు




శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు తెలియజేయాలి,చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు రహదారుల వెంబడి లారీలు ఆపిన.డ్రైవర్లను బెదిరించి డబ్బులు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయి, బెదిరింపులకు పాల్పడిన వ్యక్తుల గురించి ఫిర్యాదు చేస్తే.కేసులు నమోదు చేస్తాం బాపట్ల పట్టణ టౌన్ సీఐ రాంబాబు,

## బాబామందిరంలో ప్రత్యేక పూజలు అన్నసంతర్పణలు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మేజరు పంచాయతీరాజా వీధిలోనిషిరిడిసాయిబాబా మందిరంలోగురువారం స్వామివారికిప్రత్యేకపూజలు, అభిషేకాలునిర్వహించారు. ప్రవాసభారతీయుడుఅమరా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులుబచ్చుకృష్ణకుమార్ సంధ్యదంపతులు ఉభయకర్తలుగావ్యవహరించగా మందిరంలోసాయినామ సంకీర్తనలు,భజనలుఅన్నదాన సంతర్పణలునిర్వహించారు.పై కార్యక్రమంలోబాబామందిర నిర్వాహకులు,సాయిమహిళా భక్తులుతదితరులుపాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): డక్కిలి మండలం డి ఉప్పరపల్లి (గొల్లపల్లి) గ్రామపంచాయతీకి చెందిన బొల్లినేని భాస్కర్ నాయుడు తండ్రి బొల్లినేని సిద్ధమనాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు బొల్లినేని సిద్ధమనాయుడు ఉత్తరక్రియలును వారి నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ ఉత్తర క్రియలకు వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గ బొల్లినేని సిద్ధమనాయుడు నివాసానికి చేరుకొని, భాస్కర్ నాయుడు ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి వెంట డక్కిలి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారువెంకటగిరి పట్టణంలోని మను లాలాపేటకు చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త సత్య మనోహర్ రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో వారి నివాసం వద్దకు చేరుకుని మనోహర్ ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అదే గ్రామానికి అదే ప్రాంతానికి చెందిన వైఎస్ఆర్సిపి నేత రుద్రయ్య అనారోగ్యానికి గురి కావడంతో ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని పరామర్శించారు వెంకటగిరి పట్టణానికి చెందిన టీవీ9 రిపోర్టర్ పాయసం చిరంజీవి తండ్రి పాయసం వెంకటేశ్వర్లు ఇటీవల మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి చిరంజీవి ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం బల్లుమూరి వీధికి చెందిన నేదురుమల్లి కుటుంబ అభిమానులు మైలపల్లి అంకయ్య సతీమణి కమలమ్మ ఇటీవల మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.


## జౌళి రత్నకుమార్ అంత్యక్రియలకు హాజరైన. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ....





తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని ఆర్ఎస్ పెండేకల్లు లో మృతి చెందిన జౌలి రత్నకుమార్ అంత్యక్రియలకు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి తనయుడు రామ్మోహన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, వైఎస్ఆర్సిపి తుగ్గలి మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పెండేకల్ బసిరెడ్డి,స్థానిక టిడిపి నాయకుడు మసాలా శీను, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, చుట్టూ ప్రక్కల గ్రామాల నాయకులు టిడిపి నాయకులు వైఎస్ఆర్ నాయకులు, జౌళి రత్నకుమార్, సోదరుడు జవులి విజయ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది,

## రాజంపేట పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియ్సోజక వర్గాలలో సుడిగాలి పర్యటన చేసిన అతికారి క్రిష్ణ



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇన్చార్జ్ అతికారి కృష్ణ గారు పార్లమెంటులోని రాయచోటి, మదనపల్లి, పుంగనూరు నియోజకవర్గాల హెడ్ కోటర్లలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. అతికారి కృష్ణ గారికి జనసేన పార్టీ నాయకులు జనసైనికులు, కార్యకర్తలు వీర మహిళలు ఘన స్వాగతం పలికారు. ప్రతి నియోజకవర్గంలోనూ నియోజకవర్గ పిఓసి మరియు నాయకులు కార్యకర్తలు, జనసైనికులతో కలసి ఈనెల 14వ తేదీ జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక పిఠాపురంలో అంగరంగ వైభవంగా నిర్వహించే క్రమంలో రాజంపేట పార్లమెంటు నుండి అన్ని నియోజకవర్గాల ప్రజలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు,కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ గారి అభిమానులు ,వీర మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశము చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి సంబంధించిన పవన్ కళ్యాణ్ గారి చలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా అతికారి కృష్ణ గారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పండుగకు మదనపల్లి ,రాయచోటి, పుంగనూరు నుండి అత్యధిక సంఖ్యలో రావాలని పవన్ కళ్యాణ్ గారి ప్రసంగము మరియు దిశా నిర్దేశాలను పాటించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మండలంలో అక్రమ ఇసుక రవాణా జోరు



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండలంలోని దేగన వారి పల్లి లింగంపల్లి, మాచుపల్లి తదితర పెన్నా పరివాహ ప్రాంతాల గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల ద్వారా జిల్లా కేంద్రానికి రవాణా చేస్తూ వేల రూపాయలు సంపాదిస్తు ప్రభుత్వ ఖజానా గండి కొడుతున్న అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో అధికారులు తూతు మంత్రం తనిఖీలు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఆ ప్రాంత రైతులు గురువారం మాట్లాడుతూ పెన్నా నదిలో అక్రమ ఇసుక రవాణా అధిక లోతుతో గోతులు పెట్టి తవ్వకాలు జరుపుతున్నారని0 దీని ప్రభావం వల్ల పెన్నా0 నదిలో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు దెబ్బతిని పోతాయని రైతుల గోడు విని అక్రమ ఇసుక రవాణా జరగకుండా అరికట్టాలని రైతులు కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణాపై ఇంచార్జ్ మండల తాసిల్దార్ మాధవి లత వివరణ కోరగా అక్రమ ఇసుక రవాణా జరిగే పెన్నా నది పరివాహక ప్రాంతాలలో జెసిబి యంత్రాలతో రహదారిని తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె అన్నారు.

## వడ్లమూడి వారి వివాహ మహోత్సవంలో గూడూరు ఎలక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ -నారాయణ (శుభోదయం న్యూస్):ఎర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి గార్డెన్లో వడ్లమూడి వారి వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎలక్షన్ బాబు మరియు పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాదు చేకూ రీ సుబ్బారావు ఒంగోలు శ్రీనివాసరావు బోయినపల్లి సర్పంచి వెంకట కోటయ్య మాజీ సర్పంచి సత్యనారాయణ గౌడ్ చిట్యాల వెంగల్ రెడ్డి శివరామకృష్ణ సురేష్ మల్లికార్జున వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు.

## ఆర్థిక నేరాల కేసులలో బాధితులందరికీ సత్వర న్యాయం చేయాలి



### ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి

శుభోదయం న్యూస్, గుంటూరు జిల్లా: ఆర్థిక నేరాలకు పాల్పడిన మోసగాళ్ళ విషయంలో విచారణ వేగముగా చేసి బాధితులందరికీ సత్వర న్యాయం జరిగేలా చూడాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు.గురువారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొని జీరో అవర్ లో "ఆర్థిక నేరాల" అంశాన్ని లేవనెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మాట్లాడుతూ.సామాన్య మధ్య తరగతి ప్రజలు తమ పిల్లల ఉన్నత విద్య కోసం, ఇంటి నిర్మాణం, వివాహాల మరియు ఇతర అవసరాల కోసం తమ డబ్బును మోసగాళ్ళ చేతిలో చిట్టీలు, స్కీం ల రూపంలో పెట్టి మోసపోతున్నారని, దీని వలన ప్రజలు ఆర్థికముగా నష్ట పోవటమే కాకుండా, కొన్ని సార్లు బలవన్మరానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటివల రాష్ట్రంలో కొన్ని చిట్ ఫండ్ కంపెనీలు బోర్డు తిప్పేయటం, చేబదులుగా ఋణం తీసుకొని ఐపీ పెట్టటమే కాకుండా అన్నం పెట్టె అన్నదాత వద్ద ధాన్యం, మిర్చి వంటివి కొనుగోలు చేసే వ్యాపారాలు కూడా డబ్బులు చెల్లించకుండా ఉడాయించటం లాంటి ఘటనలు సర్వసాధారణం అయ్యిందన్నారు.దీనికి అడ్డుకట్ట వేయటానికి ప్రతి పోలీస్ స్టేషన్ లో ఆర్థిక నేరాల కేసులు త్వరితగతిన పరిష్కరించటానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. దీని వ్లలన నేరగాళ్లను రిమాండ్ కు పంపటమే గాక, వారి ఆస్తులను జప్తు చేయటము ద్వారా బాధితులందరికి భరోసా ఇచ్చేలా అందరికి ఎన్డీయే కూటమి ప్రభుత్వము ఒక సమిష్టి నిర్ణయం తీసుకొవాలని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి కోరారు.

## స్టోరీ కాంపిటేషన్ పోటీలలో నారాయణ ఈ కిడ్స్ విద్యార్థుల ప్రతిభ



కందుకూరు, అర్స్ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు నారాయణ ఒలంపియాడ్ ఈ కిడ్స్ విద్యార్థులు స్టోరీ కాంపిటేషన్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచారు.స్థానిక ఒంగోలులోని భాగ్యనగర్ లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆరవ తేదీ జరిగాయి.కహానియాన్కా కార్వాన్ స్టోరీ పోటీలలో ప్రకాశం జిల్లాలో ఉన్న 10 నారాయణ పాఠశాలల ఈ కిడ్స్ విద్యార్థులందరికీ స్టోరీ కాంపిటేషన్




నిర్వహించారు. అందులో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా నారాయణ పాఠశాలల ఏజీఎం పెద్దిరెడ్డి ల్, ఆర్ అండ్ డి హెడ్ అరబీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే ఇటువంటి పోటీలను పిల్లలకు అలవాటు చేయడం వలన వారిలో సృజనాత్మకత శక్తి పెరుగుతుందని వివరించారు. స్టోరీ పోటీలలో పాల్గొని కందుకూరు నారాయణ ఈ కిడ్స్ విద్యార్థులు నర్సరీ విభాగంలో తబ్సీరా మొదటి స్థానం పి పి వన్ నుండి సౌ న్విత పాల్ మూడవ బహుమతి మరియు పిపి 2 నుండి చేయి అకిరానందన్ రెండవ బహుమతి పొందారు. స్టోరీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కేఎం సుభాని గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇల్లాలిచదువు ఇంటికివెలుగు




(శుభోదయంన్యూస్) బిట్రగుంట: కుటుంబంలోఇల్లాలు చదువుకుంటేఇల్లంతా విద్యాకుసుమాలువిరబూస్తాయని, సమాజంలోఆకుటుంబానికి ఉన్నతస్థానంలభిస్తుందని కావలి ఐసిడిఎస్అదనపుప్రాజెక్టు అధికారిశారద కోవూరుపల్లిలోఅన్నారు. ఈనెల ఒకటినుండి 8వతేదీవరకు జరుగుతున్నఅంతర్జాతీయ మహిళాదినోత్సవం వారోత్సవాలలోభాగంగా గురువారంబోగోలుమండలం కోవూరుపల్లిగిరిజనకాలనీలోని అంగన్వాడీకేంద్రంలోజరిగిన కార్యక్రమానికిఆమెహాజరయ్యారు ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ ప్రస్తుతసమాజంలోమహిళలకు చదువుఎంతోఅవసరంఅని మహిళచదువుకున్నందువలన సమాజంలోజరుగుతున్న స్థితిగతులనుతెలుసుకోవడంతో పాటు,ఇంటిలోనిపిల్లలకు చిన్నతనంనుండి విద్యపట్లఆసక్తి క్రమశిక్షణఅలవరచవచ్చున్నారు గ్రామంలోనిమహిళలకువిద్య అవసరతలపట్లఅవగాహన కలిగించారు అనంతరం




అంగన్వాడిపరిధిలోనితల్లులకు ఆటలపోటీలునిర్వహించి గెలుపొందినవారికిబహుమతులు అందజేశారు పైకార్యక్రమంలో పర్యవేక్షణఅధికారులుకోటేశ్వరి, సుప్రజ,మహిళాసంరక్షణ కార్యదర్శిమౌనిక,అంగన్వాడీ కార్యకర్తఅనూషతదితరులు పాల్గొన్నారు.

## యర్రారెడ్డిపాలెం గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలి అసెంబ్లీలో ప్రస్తావించిన -ఎమ్మెల్యే ఇంటూరి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్ ):లింగసముద్రం మండలంలోని యర్రారెడ్డిపాలెం గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు.యర్రారెడ్డి పాలెం గ్రామస్తులు నివాసముంటున్న నివాసాలు గ్రేజింగ్ పోరంబోకు భూముల్లో ఉన్నాయి. దీనివల్ల ఎలాంటి రిజిస్ట్రేషన్లు గాని అమ్మకాలు గాని కొనుగోలు గాని జరగడం లేదు. దీంతో పొజిషన్ సర్టిఫికేట్ తీసుకొని ప్రభుత్వం ఇచ్చిన పక్కా గృహాన్ని కట్టుకోవాలన్న సాధ్యపడటం లేదు.ఈ సమస్య గత కొన్ని సంవత్సరాల నుండి ఉన్నప్పటికీ పరిష్కారానికి అటు పాలకులు గాని,ఇటు అధికారులు గానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిష్కారానికి నోచుకోలేదు.దీంతో ఇటీవల గ్రామానికి వచ్చిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో ఈ సమస్యను వివరించి తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ శాఖ మంత్రిని కోరారు.గత ఐదు నెలలుగా ఈ సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్న కొలిక్కి రాలేదని చెప్పారు. తమ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న శాసనసభ్యులు నాగేశ్వరరావుకు గ్రామ పార్టీ అధ్యక్షులు పొట్లపల్లి మాధవరావు,టిడిపి నాయకులు రాజారపు మాలకొండయ్య, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని పెద్దపవని గ్రామంలో అక్రమ రిజిస్ట్రేషన్ ద్వారా లక్షల రూపాయల విలువైన భూములను ఆక్రమించుకున్నారని,వెంటనే రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి అందుకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ మంత్రిని కోరారు.

## శిక్షణలో పాల్గొన్న అధికారులు,సిబ్బంది గ్రామాల్లో తడి పొడి చెత్త సేకరణ -ఎంపీడీవో :




లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్ )లింగసముద్రంమండలంలో 16 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 16 గ్రామ పంచాయతీలలో 10 ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లు చెత్త సంపద తయారీ కేంద్రాలుగా తయారై ఉన్నాయని ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు తెలిపారు. ప్రజలందరూ సహకరించి తడి చెత్త పొడి చెత్త తీసుకోవడానికి గ్రామాలలో క్లాక్ మిత్రాలు ను ఏర్పాటు చేసామన్నారు. ఈ క్లాబు మిత్రుల సహకారంతో ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ కి తడి పొడి చెత్త చేర్చడం జరుగుతుందని,మండలంలో ఆరు ఎస్డబ్ల్యు పిసి సెంటర్లో రిపేర్ లో ఉన్నాయని,అవి కూడా త్వరలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ట్రై సైకిల్స్ రిపేరుకు గురయ్యాయని, వాటిని బాగు చేయిస్తామన్నారు.ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లు నిర్వహించుటకుగాను కొండాపురం మండలం గొట్టి గుండాల మార్చి 5న క్లాప్ మిత్రులకు పంచాయతీ కార్యదర్శులకు ఈవో పీఆర్డీలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారని. ఈ శిక్షణ తరగతుల్లో పూర్తిగా తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్ కు తరలించి వేరు చేసి చెత్త నుండి సంపద తయారు చేయుట తెలుసుకున్నారని చెప్పారు.

## పెద్దపవని,చిన్నపవని సచివాలయాలను గురువారం ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ :



లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్ )ఈ సందర్భంగా ఆయన సచివాలయం రికార్డులను పరిశీలించారు.బుక్ సిబ్బంది అందరూ బయోమెట్రిక్ గుర్తించడం జరిగిందని అన్నారు.సచివాలయ సిబ్బంది చేత అన్ని సర్వేలు సకాలంలో సకాలంలో పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. సచివాల సిబ్బంది సమయపాలన పాటించి, వివిధ పనులపై సచివాలయాలకు వచ్చే వారికి సకాలంలో పనులు చేసేలా అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం పెద్దపవని గ్రామమునందు డంపింగ్ యార్డ్ నిర్వహణ కొరకు 15వ ఆర్థిక సంఘం నిధుల నూతనంగా వేస్తున్న బోరును ఆయన ప్రారంభించారు.

## : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీచేస్తున్న నాగార్జున రావు

లింగసముద్రం కె సురేష్ (శుభోదయం న్యూస్ )లింగసముద్రంమండల కేంద్రమైన లింగసముద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెల్లూరు సహాయ మలేరియా అధికారి వి. నాగార్జున రావు ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కకేంద్రానికి వచ్చిన ఆయన ల్యాబ్ ,రికార్డులను తనిఖీ చేశారు.ల్యాబ్ టెక్నీషియన్స్ రక్త నమూనా పరీక్షలను సకాలంలో పరీక్షించి రోగులకు మంచి క్వాలిటీ ఫలితాలను త్వరితగతిన అందజేయాలని తెలియజేశారు.అనంతరము పెద్ద పవని దగ్గర్లో గల ముత్యాలపాడు సచివాలయంలో జరుగుతున్నటువంటి ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని పరిశీలించి ఆరోగ్య కార్యకర్తలకు తగు సూచనలు,సలహాలు అందజేశారు.

## దోర్నాల మండలం వైసీపీ కన్వీనర్ గా గంటా వెంకటరమణారెడ్డి.



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య ( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం వైసీపీ కన్వీనర్ గా గంటా వెంకటరమణారెడ్డిని నియమించిన కేంద్ర పార్టీ కార్యాలయం. గతంలో పెద్ద దోర్నాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా పనిచేసిన గంటా వెంకటరమణారెడ్డిని రెండవసారి పెద్ద దోర్నాల మండల వైసిపి కన్వీనర్ గా కొనసాగిస్తున్నట్లు పార్టీ కార్యాలయం తెలిపిందని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం తెలిపారు. గంటా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నన్ను రెండవసారి మండల వైయస్సార్ కన్వీనర్ గా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ సహాయ సహకారాలతో నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. గంటా రమణారెడ్డి నీ పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు






పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్)చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో నూతనముగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట వేడుకలు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నిర్వహకులు ఘనముగా నిర్వహించారు ప్రతిష్ట వేడుకలలో భాగంగా ఈరోజు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలతో మేళతాళాలతో వేద పండితుల మంత్రోచ్చరణతో భగవత్ ప్రార్థన విష్వక్సేన పూజ పుణ్యహవచనం రక్షాబంధనం ఆచార్య యజమాని దీక్షాస్వీకరణం అజస్ర దీపారాధనం మృత్సంగ్రహణం మేదినీపూజ అంకురారోపణం నివేదన మారుతి తీర్థప్రసాద వినియోగము పూజా వైభవంగా నిర్వహించారు వేద పండితులు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు నూతన ఆలయ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ఈరోజు పూజా కార్యక్రమంలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీసీ కార్పొరేషన్ ఆదరణ-3 పై కులవృత్తి సంఘాలతో సమావేశం.




దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం బీసీ కార్పొరేషన్ ఆదరణ-3 పై కులవృత్తి సంఘాలతో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో నాసర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక పనిముట్లు ఏ విధమైన పరికరాలు కావాలి అనే అంశముపై మండల స్థాయి సమావేశం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కులవృత్తి సంఘాలు స్థానిక ప్రజా నాయకులు మండల టిడిపి కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మాబు డి రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో కనిగిరి నియోజకవర్గ సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి




కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : మైదుకూరు సింగరాయకొండ 167బి హైవే రోడ్డులో భూసేకరణ సమయంలో ప్రభుత్వ భూమి కింద నిర్ణయించి జీరో అవార్డు ఇవ్వడం జరిగింది. వాస్తవ పరిస్థితుల దృష్ట్యా అక్కడ పట్టదారులు ఉన్నారు. కానీ యజమానులకు భూ పరిహారం అందచేయలేదు. దీనితో పట్టదారులు అంగీకరించక పోవడంతో హైవే రోడ్డు పనులకు ఇబ్బందిగా మారింది. అదేవిధంగా బెంగళూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే 5.4లో గుంతచెన్నంపల్లి గ్రామంలో కూడ ఇదేవిధంగా రైతులకు పరిహారం ఇవ్వకుండా అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్కడ కూడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి ఆటంకం ఏర్పడిందిఏర్పేడు - హైదారాబాద్ 565 హైవే బైపాస్ రోడ్డు 2014లో టెండర్ పిలవడం జరిగింది. ఇక్కడ కూడా పట్టదారులకు భూపరిహారం చెల్లించక పోవడం వలన అక్కడ కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది.అదే విధంగా ఊళ్ళపాలెం- వేములపాడు రోడ్డు 2021లో టెండర్ పిలిచారు కానీ ఇంత వరకు భూ సేకరణ చేపట్టలేదు. తిరిగి కొన్ని సంవత్సరాల తరువాత నిర్మాణం చేపట్టేందుకు వచ్చిన కాంట్రాక్టర్ ముందుకురాగా భూ పరిహారం అందించన కారణంగా పట్టాదారులు రోడ్డు నిర్మాణ పనులకు అంగీకారం తెలుపలేదు.నడికుడి - శ్రీ కాళహస్తి రైలు మార్గంలో కనిగిరి మండలం పేరంగుడిపల్లి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టేందుకు అక్కడ ఏడు గృహాలు ఏర్పాటు చేసుకొని ఉన్నా వారికి ఆ రెవెన్యూ అధికారులు ఎలాంటి నిర్మాణాలు లేవు అని ప్రభుత్వానికి సరియైన నివేదిక ఇవ్వకపోవడంతో భూపరిహరం చెల్లించని కారణంగా కాలనీ వాసులు ఖాళీ చేయక పోవడంతో పనులకు ఆటంకం ఏర్పడింది.. రైతులకు న్యాయం చేయకపోతే కనిగిరి నియోజకవర్గంలో హైవే నిర్మాణ పనులు అన్నీ ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది కావున రెవెన్యూ మంత్రి చొరవ తీసుకొని న్యాయం చేయాలి.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి : మండలంలోని బర్రింకలపాడులో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా గురువారం ఆయన క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల అభివృద్ధి వారి సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. లబ్ధిదారులకు రూ.12,05,0000 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే చేతులు మీదుగా అందించారు. సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కష్ట సమయంలో తమని ఆదుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టి.నర్సాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం
శుక్రవారం -07-మార్చి-2025

## ఘనంగా శ్రీ జగదాంబ అమ్మ వారి ఉత్సవాలు ప్రారంభం

## ఎమ్మెల్యే చేతుల మీదుగా అమ్మ వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు



(శుభోదయం న్యూస్ ), జీలుగుమిల్లి: మండల కేంద్రం జీలుగుమిల్లిలో కొలువై ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ గురువారం ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాలు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాలరాజుకు, రవికుమార్ కు ఆలయ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేళతాళాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు, రవికుమార్



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐదు రోజులు పాటు నిర్వహించే ఉత్సవాలు ఈసారి ఏడు రోజులు పాటు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజల సహకరించాలని కోరారు. ఉత్సవాలు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు భారీ భద్రతతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వతంత్రం వచ్చిన ఇన్ని సంవత్సరాలలో మొట్ట మొదటిసారిగా జీలుగుమిల్లి



మండలం నుంచి చిర్రి బాలరాజుకు ఎమ్మెల్యే పదవి దక్కడం, చాలా సంతోషంగా ఉందని ఆయన కొనియాడారు. మునిపెన్నడూ లేని విధంగా ఉత్సవాలను ఏకధాటిగా 7 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించు కోవడం మన అదృష్టమని గడ్డమణుగు రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తేదేపా మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, బాజాపా మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాద్, పి.అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను, మాజీ జడ్పిటిసి బాసిన రాజబాబు, కోలా మధు, పాలొజి దుర్గాప్రసాద్, ఉలవల శివ, పద్దం వెంకటకృష్ణ, చిర్రి శ్రీను, బొల్లాగాని అఖిల్ తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రేనాటి వెంకటేశ్వర్లు రేనాటి వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న బోయళ్ళ వరికూటి.




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్ )ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం గ్రామంలో రేనాటి వెంకటేశ్వర్లు గారి కుమారుడు వివాహ వేడుకల్లో మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి టిడిపి నాయకులు వరికుటి చిరంజీవి మరియు హనుమంతరావు ఇరువురు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రేనాటి కుటుంబ సభ్యులు మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి ఐటిఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ

శుభోదయం న్యూస్/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి మార్చి 6: పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐ ల నందు ఏ ట్రేడ్ లో అయిన ఐ.టి.ఐ పూర్తి చేసిన అభ్యర్థులకు తేదీ. 10.03.2025, సోమవారం రోజున ఉదయం 09.30 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్షిప్ మేళా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్/కన్వీనర్ శ్రీ. బుసిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి మేళాకు తోషిబా, ఎల్ టి, జాన్సన్ లిఫ్ట్స్ ఇండియా ,టాటా ఏరోస్పేస్, వరుణ్ మోటార్స్, ఆదర్శ మోటార్స్. రాణే ఇంజిన్ వాల్వ్ ,ఐ. టీ. సి. టెక్నాలజీస్ హైదరాబాద్ మరియు కరీంనగర్ నుండి వివిధ కంపెనీలు వస్తున్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు అప్రెంటీస్షిప్ వెబ్సైట్ నందు రిజిస్టర్ చేసుకుని సరియైన ధృవ పత్రాలతో (ఎస్ ఎస్ సి , ఐ టి ఐ , బయోడేటా, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలు, ఇతర ధృవ పత్రాలతో) పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లో హాజరు కాగలరు. వివరాల కొరకు ఎన్. మల్లికార్జున స్వామి, ట్రైనింగ్ ఆఫీసర్ అప్రెంటీస్షిప్ అడ్వైసర్ %వీశీఎ%:9989616132 , జి. శ్రీనివాస్, ట్రైనింగ్ ఆఫీసర్, :9703113881 గార్లను సంప్రదించగలరు. ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐ.టి.ఐ, పెద్దపల్లి

## సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




శుభోదయం న్యూస్/ పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి మార్చి 6 : సిజెరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలు నిండిన గర్భిణీ, ఆమెకు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో ఈరోజు సిజేరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి గర్భిణీ ప్రాణాలను కాపాడినందుకు గాను శస్త్ర చికిత్సను నిర్వహించిన డాక్టర్ అనసూయ ,డాక్టర్ రామం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ మరియు డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

## ఇంటర్ రెండవ సంవత్సర మొదటి పరీక్ష ప్రశాంతం :

# ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

శుభోదయం న్యూస్/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి మార్చి-06: జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4900) మంది హాజరు కావాల్సి ఉండగా, (4796)మంది హాజరు కాగా,(104) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.87 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి జైలు శిక్ష ఏడాది జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా

వర్గల్ మండల రిపోర్టర్( శుభోదయం న్యూస్) మార్చ్ 6: గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలపిన వివరాల ప్రకారం గత ఏడాది అక్టోబర్ నెలలో అనంతగిరిపల్లి గ్రామం లో దొంగతనం జరిగినది ఇట్టి కేసు లో పోయినమైన సుధాకర్ ఏ సురేష్ తండ్రి: కొమురయ్య, వయస్సు: 30 సం. లు కులము: ముదిరాజ్, వృత్తి: ఫాస్ట్ ఫుడ్ సెంటర్ చెఫ్, నివాసం: చంద్ ఖాన్ మక్త అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. కేసులో దర్యాప్తు చేసి కోర్టు లో చార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు ఆ రోజు నుండి ఈ రోజు వరకు కేసు విచారణలో గురువారం నిందితుడు పై కేసు రుజువైనందున గజ్వేల్ గౌరవ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి. ప్రియాంక ముదాయి కి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ" 1000/- ఫైన్ విధించడం జరిగింది. ఈ కేసులో త్వరగా నిదితునికి శిక్ష పడేలా చేసిన పి పి విజయ సుద , గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి , కోర్టు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ ను పై అధికారులు అబినందించారు

## ధర్మం గెలిచింది- నాగెళ్ళ సాయికిరణ్ భాజపా మండల అధ్యక్షులు



నిన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అయినటువంటి చిన్నమలై అంజి రెడ్డి గారు ఘనవిజయం సాధించిన సందర్భంగా ధర్మం గెలిచింది అని అన్నారు. ఈ రోజు బీర్కూర్ మండలం కేంద్రం లో కామప్ప చౌరస్తా వద్ద టపాకాయలు పేల్చి మీటాయి లు పంచడం జరిగింది ఈ సందర్భంగా బీర్కూర్ మండల బిజెపి అధ్యక్షుడు నాగేళ్ల సాయి కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ, పట్టబద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి గారు అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం జరిగింది ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరి కి పేరు పేరు నా ధన్యవాదాలు, తెలియజేసరూ రానున్న స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి ఎన్నికల్లో విజయం కేతనం ఎగురవేస్తా%శీ%, అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి లు, బొంతలా శ్రీనివాస్, యోగేష్, బిజెపి సీనియర్ నాయకులు పో%శీ%చా గోండ,%ాజ% మోర్చా అధ్యక్షుడు సాయిలు, బిజెపి సీనియర్ నాయకులు, హన్మాన్లు, రాము, బీర్గొండ, సాయి బాబా, పండారి, వడ్ల బస్వరాజు, విటాల్,రాజు, నగేష్, ఉప్పు శ్రీనివాస్, కళ్యాణ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు శశికాంత్



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లోని గాండ్ల సంఘం వెనకాల భారీ అగ్నిప్రమాదం సంభవించి అగ్నికి 3 ఇండ్లు కాలి బూడిద అవడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. నిరుపేదలు అయినపిడుగు శంతవ్వ, సాయవ్వ, గంగామని లకు 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మియాపురం శశికాంత్. స్థానిక ఎంఎల్ఏ పోచారం శ్రీనివాసరెడ్డి గారి దృష్టికి పోచారం భాస్కర్ రెడ్డి గార్ల దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం నుండి అందవలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సందీప్ పాటిల్, కొరిమే రఘు, పృథ్వి, రాజు,ప్రశాంత్,బస్వంత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులుగా కర్క నాగరాజు నియామకం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్) మార్చి 06: మూసాపేట్ ప్రాంతానికి చెందిన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కర్క నాగరాజు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు గా నియమించినారు. నియామక పత్రాన్ని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కర్క నాగరాజు కి అందజేశారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పి.జె.ఆర్ ను ఆదర్శనంగా తీసుకుని ముందుకు వెళ్తున్న యువ కార్మిక నాయకులు కర్కనాగరాజు కి పార్టీ తరపున, నా తరపున సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. కర్క నాగరాజు మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఐ.యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించిన బండి రమేష్ గారికి, జాతీయ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డికి, జాతీయ కార్యదర్శి ఆర్. ప్రకాష్ గౌడ్ కి, మేడ్చల్ జిల్లా ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కూన భరత్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. నియోజకవర్గంలో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తూ అందరి సహకారంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు, కార్మికులకు అందె విదంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి,వైస్ చైర్మన్ ప్రకాష్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అనిల్, అరుణ్కుమార్, హెచ్.ఏ.ల్ యూనియన్ నాయకులు సిబ్గ తుల్లాహ్, శ్రీకాంత్, వెంకటపతి,అబ్దుల్ షుకూర్, కృష్ణా, నాగార్జున, బాలరాజ్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## తన చుట్టూ ఉన్న మనుషులతోనే కాదు మూగ జీవాలతోనూ ప్రేమ పంచుకునే మంత్రి కొండ సురేఖ




తెలంగాణ స్టేట్ బ్యూరో కె రామారావు (శుభోదయం న్యూస్): భావోద్వేగమ్ సత్సంబంధాలు నెరిపిన మనసున్న నేత మంత్రి కొండా సురేఖ.అల్లారు ముద్దు చూసుకున్న హ్యాపీ(పెంపుడు కుక్క) ఆకస్మిక మరణంతో కన్నీరుమున్నీరైన సురేఖ గుండెపోటుతో చనిపోయిన తన హ్యాపీకి తీరని బాధలోనూ ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన వైనంహ్యాపీ హఠాన్మరణంతో సురేఖ కుటుంబీకులు, సిబ్బంది కన్నీటి పర్యంతంగత కొన్నాళ్ళుగా హ్యాపీతో మధుర అనుభూతులను పంచుకున్న మంత్రి సురేఖ స్టాఫ్ దహన సంస్కారాలు చేయడం జరిగింది.

## సొంతింటి పేద ప్రజల కల నెరవేర్చిన ఇందిరమ్మ రాజ్యం



తెలంగాణ స్టేట్ బ్యూరో కె రామారావు ( శుభోదయం న్యూస్ ): పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజం చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం గీసుగొండ మండలం కోనాయి మాకుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గుపోసి భూమిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూసొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారుబడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు అని వీటి పట్టాల పేరు మహిళల పేరు మీదనే ఉంటాయని అన్నారు పనులు జరుగుతున్న క్రమంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని త్వరగా పనులు పూర్తిచేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజురుచేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమరా రెడ్డి గారు గీసుగొండ మండల పార్టీ అధ్యక్షు తుమ్మనపల్లి శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలుపాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మంగపేట మండలం లోని తిమ్మాపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సారయ్య తమ్ముడు కుమారుడు వాజేడు యం బి బి ఎస్ డాక్టర్ కొమరం మహేందర్ గారి వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో...ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయోరి యణయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి %డ% సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయత్తుల్లా , మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి చినమైల్ గెలిచిన సందర్భంగా బిజెపి లీగల్ సెల్ న్యాయవాదుల సంబరాలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) బిజెపి కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చినమయిల్ గెలుపొందిన సందర్భంగా ,గోదావరిఖని కోర్టు సముదాయంలో ,బిజెపి లీగల్ సెల్ మరియు సంఘ వివిధ క్షేత్రాల న్యాయవాదులు ,మహిళా న్యాయవాదులు ,సంబరాలు జరుపుకోవడం జరిగింది. న్యాయవాదులందరి కి ,కోర్టు సిబ్బందికి, కోర్టు పోలీసువారికి, కక్షిదారులందరికీ ,స్వీట్ల పంపిణీ చేస్తూ , మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు గేటు ఆవరణలో బాణ సంచాలు పేలుస్తూ, మీడియాకి వాయిస్ ఇస్తూ ఈరోజు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి కరీంనగర్ అభ్యర్థిని అంజిరెడ్డి చిన్న మైల్ ని భారీ మెజారిటీతో గెలిపించినందుకు గాను, అందరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ,ఈరోజు పట్టభద్రులు టీచర్స్ మేధావులందరూ , కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చక మన రాష్ట్రంలో వారు ఇచ్చిన ఆరు హామీలు అరకొరగా నెరవేస్తూ, ఈ గత 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన వ్యవహార శైలి పట్టబద్రులకు ,మేధావులకి నచ్చకపోవడం మూలాన ,బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన మైల్ కి, అలాగే టీచర్స్ అభ్యర్థి మల్క కొమురయ్య ని అత్యధిక భారీ మెజారిటీ తో మేధావులందరూ, పట్టబద్రులు, గెలిపించినారు. మేధావి లోకమంతా కూడా ఈరోజు బిజెపి వైపే చూస్తున్నది ,ప్రపంచ దేశాలు మన భారత ప్రధానీ భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ ని విశ్వ గురువుగా చూస్తూ ,అలాగే ప్రపంచంలోనే పెద్దన్నయ్యగా పిలవబడుతున్న మన నరేంద్ర మోడీ ని ,వారి నాయకత్వంలో ఆయన చేస్తున్న అభివృద్ధికి పట్టం కడుతూ, మేధావులందరూ బిజెపి పార్టీకి అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించినందుకు గాను ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. దేశ సమగ్రతకు తోడ్పడుతూ వీరంతా ఒకే దేశం, ఒకే ప్రజా , ఒకే చట్టం, కావాలని కోరుకుంటూ ఈరోజు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వరుసగా అంచలంచలుగా అన్ని రాష్ట్రాలు కైవసం చేసుకుంటూ వస్తున్న తరుణంలో, కేవలం దేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు రాష్ట్రాలు మినహా ఇతర కొన్ని రాష్ట్రాలు మినహా, మొత్తం బిజెపికి పట్టం కడుతూ, దేశము మొత్తం కాషాయం కావాలని కోరుకుంటున్నా ఈ తరుణంలో, భారతీయ జనతా పార్టీ తరపున బిజెపి లీగల్ సెల్ పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ సీతకారి చంద్రశేఖర్ న్యాయవాది గోదావరిఖని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బలుమూరి అమరేందర్రావు ,అలాగే జిల్లా బిజెపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సిరిగా సంజయ్ కుమార్, హిందు వాహిని జిల్లా అధ్యక్షులు రాకం శ్రీధర్ ,గోదావరిఖని బార్ సభ్యులు అయినటువంటి బిజెపి లీగల్ సెల్ బాధ్యులు ఆరె మధు,కడారి సురేష్, ప్రవీణ్ కుమార్, సతీష్ రెడ్డి, పాత అశోక్, మచ్చ రామస్వామి, చుంచు తిరుపతి, రామకృష్ణ వెంకటేష్ , తిలక్,మహిళ న్యాయవాదులు ప్రసన్న అంజలి లావణ్య, మనీషా, సీనియర్ జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంద్రేశం గ్రామంలో ఆగని అక్రమ నిర్మాణాలు అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న బిల్డర్లు



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం గ్రామంలో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. జి ప్లస్ టు పర్మిషన్ తీసుకొని 4,5 అంతస్తులు నిర్మిస్తున్నారు. అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు జోరుగా కనిపిస్తున్నాయి. వీటికి తోడు పెంట్ హౌస్ లు విరివిరిగా నిర్మించుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు నిర్మిస్తున్నారు. నిర్మాణాలు మొదలైనప్పటి నుండి పూర్తయి అయినంతవరకు గ్రామపంచాయతీ అధికారులు ఏం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటే లోపకాయరి ఒప్పందమైన కుదుర్చుకున్నారా లేక నిద్ర మత్తులోనైనా ఉన్నారా అనే ప్రశ్నలు స్థానికంగా తలెత్తుతున్నాయి. నియంత్రించాల్సిన పంచాయతీ అధికారులు తమకేమీ పట్టి నట్టుగా వ్యవహరించడంతో రెచ్చిపోతున్న బిల్డర్లు. ఇదంతా జరగాలంటే ముందుగా






పంచాయతీ రెవెన్యూ శాఖల అధికారులను మచ్చక చేసుకుని వారికి కావలసిన అవసరాలు తీర్చడం లేదా నగదు ఇవ్వడం చేసి తమ దారికి తెచ్చుకొని భవన నిర్మాణాలకు అనుమతులు పొంది నిర్మాణాలు కానీ చేస్తున్నారు. ఇప్పటికైనా ఇంద్రేశం గ్రామపంచాయతీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## డ్వాక్రా సంఘాల కొత్త నాయకత్వాన్ని మార్చి 25లోపు మార్చాలి : అనంతగిరి ఏపీఎం లక్ష్మి




అనంతగిరి, మార్చి.06 శుభోదయం న్యూస్: మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో గురువారం వివోఏలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతగిరి ఏపిఎం లక్ష్మి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న డ్వాక్రా సంఘాలకు కొత్త నాయకత్వాన్ని ఈనెల 25 లోపు మార్చాలని వివోఏలకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ సంఘాల్లో కొంత నాయకత్వాన్ని ఎన్నిక చేసేందుకు మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వివోఎల పైనే ఉందన్నారు.స్థానిక వివోఏలు ఎప్పటికప్పుడు సంఘాలపై దృష్టి సారించి బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలపై అదేవిధంగా గ్రామాల్లో పెండింగ్ బకాయిలను త్వరగా చెల్లించే విధంగా చొరవ చూపాలన్నారు.డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను అంది పుచ్చుకునే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలని అన్నారు.

## మండలంలో వివిధ కార్యక్రమలలో హాజరైన బి ఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన డా :నర్సింహారావు (లెట్ )-నర్సమ్మ )దంపతుల కుమారుడైన డా :మహేందర్ -మధులిక, వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు, మరియు బాలన్నగూడెం గ్రామనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినా కోర్స ఆంజనేయులు -మల్లమ్మ వాళ్ళ కుమార్తె అయిన ఆదిలక్ష్మి - అశోక్ వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వధించిన, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతిమంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, జిల్లా నాయకులు



ఎట్టి జగదీష్ ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, మండల సీనియర్ నాయకులు కర్రీ శ్యాంబాబు,,మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి,ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు మోదుగు బాబు,మండల నాయకులు అయూబ్, బుట్టో, పూసల నర్సింహరావు,ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహారావు ,బాలన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు పొదెం రాంబాబు, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్,నిమ్మగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు పుల్లారావు, బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పండా శ్రీను,,గ్రామ ప్రధాన కార్యదర్శి చెన్నూరి సాంబయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు యాలం శ్రీను, ఉపేందర్ ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,కమలాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బీస సాంబయ్య,,యూత్ నాయకులు ముప్పారాపు సందీప్,నాగ తదితరులు పాలుగోన్నారు

## అనురాగ్ కళాశాలలో క్రియేటివ్ కార్నివాల్ టాలెంట్ హంట్ నిర్వహణ



అనంతగిరి మార్చి 06, శుభోదయం న్యూస్: మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఐటీ శాఖ పరిధిలోని టాస్క్ ఆధ్వర్యంలో క్లిక్ టాక్స్ సంస్థ సహకారంతో నృత్యం,నటన,యానిమేషన్,ఫిలిం మేకింగ్,ఫోటోగ్రఫీ తదితర అంశాలలో విద్యార్థులలోని సృజనాత్మక కళలను గుర్తించే విధంగా పర్యావరణ కాలుష్యం డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా బాల కార్మిక వ్యవస్థ లాంటి సంఘ వ్యతిరేక అంశాలలో అనేక ప్రదర్శనలను ప్రదర్శించారు.ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిం మేకింగ్ లలో మహిళల రక్షణ అంశాలలో తీసుకోవాల్సిన




తగు జాగ్రత్తలను నాటకాల రూపంలో ప్రదర్శించారు.పాటలు పాడటం,నృత్య ప్రదర్శన,నటన తదితరాలను కళాత్మకంగా ప్రదర్శించి అలరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులతో పాటుగా ప్రశంస పత్రాలను అందిస్తామన్నారు.వీరిని రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపిక చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సురేష్ కుమార్ గారు,క్లిక్ టాక్స్ సంస్థ మేనేజర్ ఆర్య,కళాశాల యాజమాన్యం ప్రతినిధులు కే జైపాల్ రెడ్డి, కే పాండురంగాప్రసాద్ రావు, ఎమ్ భూపతిరావు,వివిధ విభాగాల అధిపతులు,బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల టిపివో శ్రీ సాగర్ పర్యవేక్షించారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు టోకెన్ సమ్మెకు దూరంగా ఉండండి ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నెలకంటి రాము



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి,(శుభోదయం న్యూస్) యూనియన్ నాయకుడిచ్చిన పిలుపును ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు వ్యతిరేకిస్తూ ఈ యొక్క టోకెన్ సమ్మెలో కార్మికులు ఎవరు పాల్గొనడం లేదు రామగుండం శాసనసభ్యులు ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు వారి పట్ల పూర్తి విశ్వాసం ఉంది ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులందరికీ గతంలో ఇదే నాయకుడు మా కార్మికులను పేరు చెప్పి మమ్మల్ని దోచుకున్నాడు ఇదే కార్మిక నాయకుడు ఇదే కాంట్రాక్టుల వద్ద నెల నెల జీతం తీసుకున్న వ్యక్తి గతంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే కోరు కంటి చందర్ వద్ద కార్మిక సమస్యలు పరిష్కరిస్తానని మమ్మల్ని అడ్డం పెట్టుకొని లక్షలాది రూపాయలు దోచుకున్నాడు. ఈరోజు కార్మికులంతా శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వెంట ఉన్నారు అంబటి నరేష్ అనే వ్యక్తి యొక్క స్వలాభం కోసం ఉనికిని చాటుకోవడం కోసం ప్రతిపక్షాలతో కుమ్మక్కై ఆడుతున్న నాటకాలు ఇప్పటికే ఈ నాయకుని నమ్ముకొని కార్మికులంతా మోసపోయారు. ఈ యొక్క వ్యక్తి ఇచ్చినటువంటి టోకెన్ సమ్మెను ఇక్కడి కార్మికులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు పరిగణలోకి తీసుకోవడం లేదు. కార్మికుల పక్షాన కార్మిక సమస్యల పైన అవగాహన ఉన్నటువంటి వ్యక్తి గౌరవ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారిపై పూర్తి విశ్వాసంతో ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులంతా ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత







వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన నర్సమ్మ, నరసింహ కుమారుని వివాహం గురువారం స్థానిక దోనూరు ప్రతాపరెడ్డి గార్డెన్ లో జరిగింది.ఈ వివాహ కార్యక్రమానికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందినదేశగోనిలక్ష్మమ్మం కిష్టయ్య,దేశగోని స్వాతి వివాహ వేడుకల్లో సుంకిశాల శ్రీ వెంకటేశ్వర ఫంక్షనల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారం తో 10000/పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ యువత బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గా ఇటుక రాజు మాదిగ గారికి, వైస్ చైర్మన్ మీసాల రాము మాదిగ గారికి ఇవ్వాలని కమిషనర్ గారికి వినతి.

తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్



తెలంగాణ స్టేట్ బ్యూరో,దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ )మార్చి 06: డా: బి ఆర్ అంబేద్కర్, డా: బాబు జగ్జీవన్ రామ్ 2025 సంవత్సరంజయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గా,టి ఎమ్ ఆర్ పి ఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఇటుక రాజు మాదిగ కి తెలంగాణ దండోరా సంఘం తరఫున సంపూర్ణంగా మద్దతిస్తున్నాము.మరి అదే విధంగా తెలంగాణ దండోరా ఫౌండర్ ప్రెసిడెంట్ మీసాల రాము మాదిగ కు వైస్ చైర్మన్ ఇవ్వాలని, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## గంగమ్మ దేవి నూతన విగ్రహ ప్రతిష్ట



టేక్మాల్ మండలం రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్) మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కాదులూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవి ఆలయం , గజ స్థంభం స్థాపన ఘనంగా ప్రతిష్ట చేశారు ,వేద పండితులతో ఓమాలు పూజలు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి యొక్క ఆశీర్వాదాలు తీసుకొని అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజలు యువకులు ముదిరాజ్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క తన వంతు సాయం చేయడం వల్ల విగ్రహ ప్రతిష్ట విజయవంతమైందని ప్రవీణ్ పండితులు తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,సుబేదార్ మాన్ కిషన్, సుధాకర్ సార్, మాజీ సర్పంచ్ పాపయ్య, విటల్ గౌడ్, సర్వని లక్ష్మణ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్తయ్య,నిఖిల్, నీలా అశోక్, కొరవటి పాపయ్య, నాయి కోటి హరిప్రసాద్, నాదరి సాయిలు, ఒబలి మల్లేశం, మెదవైన విట్టల్, మరియు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## టిఆర్ఎస్(డి) పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు నియామకం

### నియామకపు పత్రం అందజేసిన పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) ఇటీవలే తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ లో చేరిన డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ను ఈరోజు టిఆర్ఎస్ డి పార్టీ పెద్దపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.జిల్లావ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. టిఆర్ఎస్ డి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించిన గౌరవ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ గారికి సహకరించి కృషిచేసిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ కు, పార్టీ యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ను పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియామకం అయినా శుభ సందర్భంగా నాయకులు మామిడిపల్లి శ్రీనివాస్, తాటికొండ రమేష్ చిలుముల సంతోష్, శివ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రారంభమైన సిబిఐటి వార్షిక సాంస్కృతిక మరియు క్రీడా ఫెస్ట్ 'శృతి 2025'






హైదరాబాద్, మార్చి 6, 2025: చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తన వార్షిక కళాశాల క్రీడలు మరియు విద్యాసంస్థల దినోత్సవం 'శృతి 2025'ను ఈరోజు ఘనంగా వేడుకల మధ్య ప్రారంభించింది. 2025 మార్చి 6 నుండి 8 వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రముఖ అధ్యాపకులు, విద్యార్థులు మరియు అతిథుల సమక్షంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు ప్రారంభించారు.ప్రారంభ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా కార్యకలాపాలు మరియు ప్రేరణాత్మక ప్రసంగాలు జరిగాయి. కార్యక్రమంలో ప్రొ.నరసింహులు మాట్లాడుతూ క్రీడలు, సంగీతం, నృత్యం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకునేందుకు 'శృతి' వేదికగా నిలుస్తుందన్నారు.ఫెస్ట్‌లో ఇంటర్-డిపార్ట్‌మెంటల్ మరియు ఇంటర్-కాలేజ్ పోటీలు, ప్రత్యక్ష ప్రదర్శనలు మరియు ఆకర్షణీయమైన వర్క్‌షాప్‌లు, వివిధ విభాగాల్లోని విద్యార్థుల నుండి డ్రాయింగ్ పార్టిసిపేషన్‌లు ఉంటాయి. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు ప్రతిభ, ఉత్సాహం మరియు ఆత్మ యొక్క శక్తివంతమైన మిక్స్‌గా వాగ్దానం చేసే మూడు రోజుల ఈవెంట్‌కు తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య




అతిథిగా హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కులకర్ణి శశికాంత్ హాజరయ్యారు. విద్య మరియు సహ పాఠ్య కార్యకలాపాల ప్రాముఖ్యతను ఆయన చెప్పారు. ప్రొఫెసర్ పి.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ అకడమిక్స్ చైర్మన్ శ్రుతి 2025, ప్రొఫెసర్ బి.లింగారెడ్డి డైరెక్టర్ %-% ఎస్ఎ అండ్ పి, కో-చైర్మన్ శృతి 2025, ప్రొఫెసర్ జి.లక్ష్మయ్య, డాక్టర్ జి. రాజేశ్వరి తదితర ప్రముఖులు శ్రుతి విద్యార్థి ఓటు ప్రాధాన్యతను గురించి తెలిపారు. అతిథులకు ధన్యవాదాలు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పోచారం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని "తెలంగాణ తిరుమల దేవస్థానం" శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో సతీసమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి - పుష్ప దంపతులు పాల్గొన్న పోచారం కుటుంబ సభ్యులు శ్రీ పోచారం శంభురెడ్డి- ప్రేమల గారు, శ్రీ పోచారం సురేందర్ రెడ్డి గారు ఉదయం నుంచి శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారిచే తీర్థ గోష్ఠి, శాంతి పాఠము, ద్వార తోరణ పూజ, ధ్వజ కుంభారాధన, నిత్యహావనం, పూర్ణాహుతి అనంతరం మాడవీధుల్లో హంస వాహనంపై స్వామి వారిని ఊరేగించారుసాయంకాలం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం అనంతరం మాడవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన స్వామి వారి రథోత్సవంఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.



## భాషా సమానత్వాన్ని కోరుకోవడం దురహంకారం కాదు



చెన్నై : భాషా సమానత్వాన్ని కోరుకోవడం దురహంకారం కాదని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గురువారం పేర్కొన్నారు. మాతృభాష అనే అంశం 'కందిరీగల తుట్టు' వంటిదని, దానిని తాకడం ప్రమాదకరమని అన్నారు. " ప్రత్యేక హక్కులకు అలవాటు పడిన తర్వాత, సమానత్వం అణచివేతలా అనిపిస్తుంది" ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమిళనాడులో తమిళులకు సరైన స్థానం కోరడాన్ని నేరంగా పేర్కొంటూ కొంతమంది మతోన్మాదులు తమని దురహంకారులు, దేశవ్యతిరేకులుగా ముద్ర వేస్తుండటం ఈ వ్యాఖ్యను గుర్తు చేస్తోందని అన్నారు. గాడ్సే భావజాలాన్ని కీర్తించే వ్యక్తులే చైనా దురాక్రమణ, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం మరియు కార్గిల్ యుద్ధాల సమయంలో అత్యధిక మొత్తంలో నిధులు అందించిన డిఎంకె, ఆ ప్రభుత్వ దేశభక్తిని ప్రశ్నించే టెంపరితనం చూపుతున్నారని, 'బాపు గాంధీ'ని హత్య చేసిన వ్యక్తి వారి సైద్ధాంతిక పితామహుడని దుయ్యబట్టారు. భాషా సమానత్వాన్ని కోరుకోవడం దురహంకారం కాదని స్టాలిన్ పునరుద్ఘాటించారు. దురహంకారం ఎలా ఉంటుందనడానికి ఈ క్రింది ఉదాహరణలే నిదర్శనమని అన్నారు. 140 కోట్ల మంది ప్రజలను పరిపాలించే మూడు క్రిమినల్ చట్టాలకు తమిళులు ఉచ్చరించలేని, చదవలేని భాషలో పేరు పెట్టడం దురహంకారం కాదా అని ప్రశ్నించారు. దేశానికి అత్యధికంగా దోహదపడే రాష్ట్రాన్ని రెండవతరగతి పౌరులుగా పరిగణించి, ఎన్ఇపి అనే విషాన్ని మింగడానికి నిరాకరించినందుకు ఆ రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటాను నిరాకరిస్తోందని మండిపడ్డారు. "బలవంతంగా రాష్ట్రాలపై రుద్దడంతో శతృత్వం పెరుగుతుంది. శతృత్వం ఐక్యతను దెబ్బతీస్తుంది. కావున నిజమైన దురహంకారులు మరియు దేశవ్యతిరేకులు హిందీ మతోన్మాదులు. వారు తమ హక్కు సహజమని భావిస్తారు. మన ప్రతిఘటనను దేశద్రోహమని ప్రచారం చేస్తారు" అని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 351ను సూచిస్తూ.. మోడీ ప్రభుత్వం హిందీని రాష్ట్రాలపై రుద్దేందుకు యత్నిస్తోందని అన్నారు. మరి నోట్లపై రాసిన అన్ని భాషలను భారతదేశ అధికారిక భాషగా చేయడానికి ఎందుకు విముఖత చూపుతోందని మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు.

## పిఒకెను పాక్ ఖాళీ చేయడమే కాశ్మీర్ సమస్యకి పరిష్కారం




లండన్ : ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె)ను పాకిస్థాన్ ఖాళీ చేస్తే కాశ్మీర్ సమస్య పరిష్కారమవుతుందని విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ వ్యాఖ్యానించారు. లండన్‌లోని చాథమ్ హౌస్‌లో ప్రేక్షకులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. చాథమ్‌హౌస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బ్రోన్వెన్ మాడాక్స్ మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో మానవహక్కులపై అనేక ప్రశ్నలు ఉన్నాయని అన్నారు. లేబర్ ఎంపి సారాస్మిత్ నేతృత్వంలో "జమ్మూకాశ్మీర్‌లో మానవహక్కులకు ప్రభుత్వ మద్దతు" అనే చర్చను హౌస్ ఆఫ్ కామన్స్ గురువారం నిర్వహించింది. కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు టంప్‌తో తనకున్న సంబంధాన్ని ఉపయోగించుకోగలరా అని ప్రశ్నించారు. ఆర్టికల్ 370 తొలగించడం అనేది మొదటి అడుగు అని అన్నారు. అప్పుడు కాశ్మీర్‌లో వృద్ధి, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించడం రెండవ అడుగు అని అన్నారు. అత్యధిక ఓటింగ్‌తో ఎన్నికలు నిర్వహించడం మూడవ అగుడు అని అన్నారు. కాశ్మీర్‌లో కొంత భాగం చట్టవిరుద్ధంగా పాక్ ఆక్రమణలో ఉందని, దాన్ని తిరిగిస్తే కాశ్మీర్ సమస్య పరిష్కారమవుతుందని అన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి 'మన మిత్ర' నిదర్శనమని ఎపి మంత్రి నారాలోకేష్ అన్నారు. సామాన్యుల ప్రయోజనం కోసం ఈ ఫౌర- కేంద్రీకృత సేవలు విస్తరిస్తూనే ఉంటాయని తెలిపారు. నారా లోకేశ్ మాట్లాడుతూ 'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, తమది ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. "ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఎపి ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. మన మిత్ర వాట్సప్ గవర్నర్నెన్స్ సేవలు 200కు పెంచామని తెలిపారు. 200 సేవలు అందించే అద్భుత మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. మన మిత్ర కోసం 9552300009కు సందేశం పంపండి" అని నారా లోకేష్ కోరారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు.. ప్రిపరేషన్ టిప్స్ మీకోసం



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. మార్చి 4 (బుధవారం) నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయి. సుమారు 15వందలకు పైగా కేంద్రాల్లో దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. అయితే ఈ సమయంలో విద్యార్థలు కొన్ని ప్రిపరేషన్ టెక్నిక్స్‌ను అనుసరించాలి. ప్రిపరేషన్ స్ట్రాటజీస్,సలహాలతో కీలకమైన ఈ ఇంటర్ పరీక్షల్లో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడమే కాదు మంచి మార్కులు సాధించవచ్చు. దీంతో పాటు సమయం నియంత్రణ,స్మార్ట్ స్టడీ మెథడ్స్,ముఖ్యమైన ప్రశ్నలపై ఫోకస్,సిలబస్ పూర్తిగా రివైజ్ చేయడం,మాక్ టెస్ట్ రాయడం, గైడ్‌లను ఫాలో అవ్వడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, తగినంత నిద్ర, సరిపడ ఆహారం తీసుకోవడం, పాజిటీవ్ థింకింగ్ లక్షణాలు అలవరుచుకోవాల్సి ఉంటుంది.

# ట్రంప్ ఎత్తుకు అరబ్ దేశాల పైఎత్తు

## గాజా పునర్నిర్మాణానికి 53 బిలియన్ డాలర్ల ప్రణాళిక

## అరబ్ దేశాధినేతల ఆమోదం హమాస్ మద్దతు



కైరో: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్వాధీనం ప్రతిపాదనకు అరబ్ దేశాలు చెక్ పెట్టాయి. 'మిడిల్ ఈస్ట్ రివేరా'విజన్‌కు భిన్నంగా గాజా పునర్నిర్మాణ ప్రణాళికను విడుదల చేశాయి. 53 బిలియన్ డాలర్ల వ్యయంతో రూపొందించిన ఈ ప్రతిపాదనను అరబ్‌నాయకులు ఆమోదించా రు. యుద్ధానంతర ప్రణాళికను ఈజిప్ట ప్రతిపాదించింది, దీని ప్రకారం పాలస్తీనా అథారిటీ (పీఏ) పరిపాలన కింద గాజా పునర్నిర్మాణం జరుగుతుంది. గాజాను అమెరికా ఆధీన ప్రాంతంగా మార్చేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికకు ఇది కౌంటర్. ట్రంప్ గాజా స్వాధీన ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మరోసారి మద్దతు తెలిపిన మరుసటి రోజే కైరోలో అరబ్ లీగ్ సదస్సు జరిగింది. ముగింపు సమావేశంలో ఈ గాజా పునర్నిర్మా ణం కోసం 'సమగ్ర అరబ్ ప్రణాళిక'ను ఆయా దేశా ల నేతలు ప్రకటించారు. అంతేకాదు ఈ ప్రణాళికకు అంతర్జాతీయ మద్దతుకు పిలుపునిచ్చారు. భూభాగ పునర్నిర్మాణానికి నిధులు సమకూర్చడానికి ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రాజెక్టు కోసం అన్ని దేశాలు, ఆర్థిక సంస్థల నుంచి సహకారాన్ని స్వీకరిస్తామని పేర్కొన్నారు.

### 112 పేజీల డాక్యుమెంట్

పాలస్తీనియన్ల తరలింపు, గాజాను అమెరికా పునర్నిర్మించాలన్న ట్రంప్ ఆకాంక్షకు ప్రత్యామ్నాయంగా ఈజిప్ట, జోర్డాన్, గల్ఫ్ అరబ్ దేశాలు దాదాపు నెల రోజులుగా సంప్రదింపులు జరుపుతున్నాయి. గాజా నుంచి పాలస్తీనియన్లను సామూహికంగా తరలించడాన్ని అరబ్ దేశాలు తిరస్కరించాయి. తామే ఆ బాధ్యతలు తీసుకున్నాయి. 'గాజా పునర్నిర్మాణ ప్రణాళిక'పేరుతో 112 పేజీల డాక్యుమెంట్‌ను రూపొందించాయి. గాజాను తిరిగి ఎలా అభివృద్ధి చేయనున్నారనే మ్యాప్‌లు, ఇల్లు, ఉద్యానవనాలు, కమ్యూనిటీ సెంటర్లకు సంబంధించిన ఏఐ జనరేటెడ్ చిత్రాలతో తయారు చేశారు. అలాగే వాణిజ్య నౌకాశ్రయం, టెక్నాలజీ హబ్, బీచ్ హోటళ్లు, విమానాశ్రయం కూడా ఉన్నాయి.

### స్వాగతించిన హమాస్..

శిఖరాగ్ర సమావేశం ప్రణాళికను, సహాయక చర్యలు, పునర్నిర్మాణం, పాలనను పర్యవేక్షించడానికి తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు హమాస్ తెలిపింది. అంతేకాదు.. కమిటీలో తమ అభ్యర్థులను ఉంచబోమని ప్రకటించింది. అయితే పీఏ పర్యవేక్షణలో పనిచేసే కమిటీ విధులు, సభ్యులు, ఎజెండాకు తన సమ్మతిని తెలియజేయాల్సి ఉంటుంది. కమిటీలో ఉండబోయే వ్యక్తుల పేర్లను నిర్ణయించినట్లు ఈజిప్ట విదేశాంగ మంత్రి బదర్ అబ్దెలాటీ మంగళవారం రాత్రి తెలిపారు. పీఏకు నాయకత్వం వహిస్తున్న పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ మాట్లాడుతూ ఈజిప్ట ఆలోచనను తాను స్వాగతిస్తున్నానని, పాలస్తీనా నివాసితులను తరలించని ఇలాంటి ప్రణాళికకు మద్దతు ఇవ్వాలని ఆయన ట్రంప్‌ను కోరారు. పరిస్థితులు అనుకూలిస్తే అధ్యక్ష, పార్లమెంటరీ ఎన్నికలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఎన్నికల ప్రణాళికను సైతం హమాస్ స్వాగతించింది.

### తిరస్కరించిన అమెరికా..

అరబ్ నాయకులు ఆమోదించిన గాజా పునర్నిర్మాణ ప్రణాళికను ట్రంప్ ప్రభుత్వం తిరస్కరించింది, ఈ భూభాగంలోని పాలస్తీనా నివాసితులను పునరావాసం కల్పించి, అమెరికా యాజమాన్యంలోని 'రివేరా'గా మార్చే తన పాత విజన్‌కే అమెరికా అధ్యక్షుడు కట్టుబడి ఉన్నారని తెలిపింది. గాజా ప్రస్తుతం నివాసయోగ్యంగా లేదని, శిథిలాలు, పేలని ఆయుధాలతో కప్పబడిన భూభాగంలో నివాసితులు జీవించలేరని జాతీయ భద్రతా మండలి ప్రతినిధి బ్రియాన్ హ్యూస్ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సును తీసుకురావడానికి మరిన్ని చర్చల కోసం తాము ఎదురు చూస్తున్నామన్నారు.

### తోసిపుచ్చిన ఇజ్రాయెల్..

ఈజిప్ట ప్రణాళికను ఇజ్రాయెల్ తోసిపుచ్చింది. కాలం చెల్లిన దృక్పథాలతో ఉందని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రక టనలో విమర్శించింది. పీఏఐ ఆధారపడటా న్ని తిరస్కరించింది. ప్రణాళిక హమాస్‌కు అధికారాలిచ్చేదిగా ఉందని ఆరోపించింది. హమా స్ సైనిక, పాలనా సామర్థ్యాలను నాశనం చే యడమే తమ లక్ష్యమని, ముందు హమాస్ సై నిక ఉపసంహరణకు అంగీకరించేలా చేయాల ని డిమాండ్ చేసింది. అది తప్ప మరేదీ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడించింది.

# ఆలివ్ రిడ్లే.. బతకాలిలే..

## తాబేళ్లకు రక్షణగా ట్రీ ఫౌండేషన్, అటవీశాఖ

## సాగర తీరంలో సంరక్షణ కేంద్రాలు

## తాబేలు గుడ్లకు రక్షణ

## పొదిగిన తర్వాత తీరంలోకి పిల్లలను వదిలిపెడుతున్న సభ్యులు



సాగర గర్భంలో తల్లులు, ఎక్కడో దూరంగా తీరంలో పిల్లలు.. ఆ తల్లీపిల్లలు కలుసుకోవడానికి సవాలక్ష ఆటంకాలు. ప్రకృతి వైపరీత్యాలు, జంతువుల దాడులు, ఆకతాయిల వికృత చేష్టలు అన్నీ తట్టుకుని నిలబడితేనే ఆ పిల్లలు కడలి గర్భంలోకి వెళ్లగలవు. లేదంటే అండంలో ఉన్నప్పుడే ఆయుష్షు తీరిపోతుంది. ఇలాంటి ఆపత్కాలంలో ఉన్న ఆలివ్ రిడ్లే తాబేలు పిల్లల ఆయుష్షుకు అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులు అండగా నిలబడుతున్నారు. తీరంలో గుడ్లను సంరక్షించి అవి పొదిగి పిల్లలు బయటకు వచ్చే వరకు జాగ్రత్తగా చూసి.. బుల్లి బుల్లి తాబేలు పిల్లలు ఆనందంగా సముద్రంలోకి వెళ్లడాన్ని మురిపెంగా చూస్తున్నారు.

సోంపేట: సముద్రంలో లక్షలాది జీవులు నివాసం ఉంటాయి. అందులో సముద్రానికి మేలు చేసే జాతుల్లో ఆలివ్‌రిడ్లే తాబేళ్లు ఒక జాతి. ఆ రకం తాబేళ్లు గుడ్లు పెట్టుకునేందుకు మన తీరాలను అనువుగా ఎంచుకున్నాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత సముద్ర తీరానికి వచ్చి తీరంలో గొయ్యి తవ్వి గుడ్లు పెడతాయి. అనంతరం వాటిని కప్పేసి సముద్రంలోకి వెళ్లిపోతాయి. తీరంలో గుడ్లు పెట్టడానికి అనువైన స్థలం చూసుకుని గుడ్లు పెడుతుంటాయి. అలా వచ్చినప్పుడు బోట్లు తగిలి కొన్ని తాబేళ్లు చనిపోతుంటాయి. ప్రస్తుతం ఆలివ్‌రిడ్లే తాబేళ్లు అంతరించి పోయే ప్రమాదంలో ఉండడంతో అటవీశాఖ పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో తాబేళ్ల సంరక్షణకు నడుం బిగించింది.

50 నుంచి 150 గుడ్లు

సాధారణంగా ఈ జాతి తాబేళ్లు 50 నుంచి 150 వరకు గుడ్లు పెడుతుంటాయి. అర్ధరాత్రి 2 గంటల నుంచి ఉదయం 5 గంటల లోపు తీరానికి చేరుకుని ఇసుకలో గోతులు తవ్వి వాటిలో గుడ్లు పెట్టి, తిరిగి వాటిపై ఇసుక కప్పి తల్లి తాబేళ్లు సముద్రంలోకి వెళ్లిపోతాయి.

ప్రత్యేక జీవులు

ఆలివ్ రిడ్లే తాబేళ్లు చాలా ప్రత్యేకమైనవి. వీటికి స్థిర నివాసం ఉండదు. రెండు అడుగుల పొడవు, సుమారు 150 కిలోలు పైన బరువు ఉండే తాబేళ్లు ఆహార అన్వేషణ, గుడ్లు పెట్టడం, సంతానోత్పత్తి కోసం సుమారు 20 వేల కిలోమీటర్లు ప్రయాణిస్తాయి. డిసెంబర్ నుంచి మార్చి రెండో వారం వరకు ఎక్కువగా గుడ్లు పెడుతుంటాయి.

గుడ్లకు సంరక్షణ..

తీరంలో తాబేళ్లు గుడ్లు పెట్టి వెళ్లిపోయాక శ్రీకాకుళం జిల్లాలో అటవీ శాఖ అధికారులు, ట్రీ ఫౌండేషన్ సౌజన్యంతో గుడ్లను సంరక్షణ కేంద్రాలకు తరలిస్తున్నారు. జిల్లాలో మొత్తం మూడు డివిజన్ల పరిధిలో 16 సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇచ్ఛాపురం నియోజక వర్గంలో 7 కేంద్రాలు ఏర్పాటు చేశారు. నియోజక వర్గంలోని సోంపేట మండలం బట్టిగళ్లూరు, బారువ పేట, ఇస్కలపాలేం, కమిటి మండలం కళింగపట్నం, బట్టివాని పాలేం, సీహెచ్ కపాస్రుకుద్ది, ఇచ్ఛాపురం మండలం డొంకూరులో సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం జిల్లాలో 1,59,403 గుడ్లు సేకరించి 1,44,981 పిల్లలుగా తయారు చేసి సముద్రంలోకి విడిచిపెట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది గత ఏడాది కంటే ఎక్కువ పిల్లలను తయారు చేసి సముద్రంలోకి విడిచి పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఇప్పటి వరకు శ్రీకాకుకుళం, టెక్కలి, కాశీబుగ్గ డివిజన్‌ల పరిధిలో 452 నెట్లు ఏర్పాుటు చేసి 53,400 గుడ్లు సేకరించారు. సుమారు 40 రోజుల పాటు రక్షణ వలయంలో ఉంచి గుడ్లు పిల్లలుగా మారిన తర్వాత వాటిని సురక్షితంగా సముద్రంలోకి విడిచిపెడతారు.

మత్స్యకారులు సహకరించాలి

తాబేలు గుడ్లను సంరక్షించడానికి అటవీ శాఖా ధికారులు, ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులకు మత్స్యకారులు సహకరించాలి. అంతరించే స్థితి లో ఉన్న ఆలివ్‌రిడ్లే తాబేళ్లను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. గుడ్లను సంరక్షించే బాధ్యత అటవీ శాఖ తీసుకుంటుంది. గత ఏడాది సుమారు లక్షా యాభై వేల పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టాం. ఈ ఏడాది అంతకన్నా ఎక్కువ పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. %-% నాగరాజు, జిల్లా అటవీ శాఖాధికారి

గుడ్లను సంరక్షించడం ఆనందం

గత కొన్నేళ్లుగా అటవీ శాఖాధికారుల సౌజన్యంతో ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల గుడ్లు సేకరించి, వాటిని పిల్లలుగా తయారు చేసి సముద్రంలోకి విడిచి పెట్టడం ఆనందంగా ఉంది. జిల్లాలో మత్స్యకారులు సహాయ సహకారాలు అందించడంతో ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది.

# నిద్రలేచిన 'బోఫోర్స్ స్కాం'



నలభైయ్యేళ్ల క్రితం పుట్టుకొచ్చి, పుష్కరకాలం క్రితం శాశ్వత సమాధి అయిందనుకున్న బోఫోర్స్ కుంభకోణం మళ్లీ ఆవులిస్తోంది. దాన్ని సమాధి చేసేవరకూ ఇంచుమించు ప్రతియేటా ఏదో ఒక కొత్త సంగతితో బయటికొస్తూ, వచ్చినప్పుడల్లా పెను సంచలనానికీ, దుమారానికీ కారణమైన బోఫోర్స్ ఆ రకంగా 'ఎవర్ గ్రీన్'. ప్రత్యేక న్యాయస్థానం జారీ చేసిన అభ్యర్థన పత్రంతో కొన్ని రోజుల క్రితం కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ, అమెరికా న్యాయ విభాగాన్ని సంప్రదించటంతో అది మరోసారి పతాక శీర్షికలకు ఎక్కబోతున్నదని భావించవచ్చు. అప్పట్లో బోఫోర్స్ స్కాంపై దర్యాప్తు చేశామని చెప్పిన అమెరికన్ ప్రైవేటు డిటెక్టివ్ సంస్థ 'ఫెయిర్ ఫాక్స్' నుంచి సమాచారం సేకరించాలన్నది సీబీఐ ప్రధాన ధ్యేయం. వాస్తవానికి ఈ అభ్యర్థన పత్రాన్ని జారీ చేయాల్సిందిగా నిరుడు అక్టోబర్‌లోనే ఢిల్లీలోని ప్రత్యేక న్యాయస్థానాన్ని సీబీఐ ఆశ్రయించిందని చెబుతున్నారు. ఇప్పటికీ ఎవరూ అధిగమించలేని స్థాయిలో 1984 లోక్‌సభ ఎన్నికల్లో తన నేతృత్వంలోని కాంగ్రెస్‌కు 404 స్థానాలు సాధించిపెట్టిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీని... ఆ తర్వాత మరో మూడేళ్లకు బయట పడిన ఈ కుంభకోణం ఊపిరాడనీయకుండా చేసింది. ఇందులో తనకు లేదా తన కుటుంబ సభ్యు లకు ఎలాంటి ప్రమేయమూ లేదని రాజీవ్ చెప్పిన మాటల్ని జనం విశ్వసించలేదు. 1989 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ సగానికిపైగా స్థానాలు కోల్పోయి ప్రతిపక్షానికి పరిమితమైంది. వీపీ సింగ్ నేతృత్వంలో కొత్తగా ఏర్పడిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 1990లో ఆదేశించే వరకూ నిందితులపై కేసు ల్లేవు. దర్యాప్తు లేదు. అంతవరకూ మన దేశంలో ఎవరికీ పెద్దగా తెలియని స్వీడన్ రేడియో 1987లో బోఫోర్స్ శతఘ్నుల కొనుగోళ్లలో ముడుపులు చేతులు మారాయని తొలిసారి వెల్లడించినప్పుడు మన దేశంలో రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. అటు స్వీడన్‌లోనూ పెను సంచలనం కలిగించాయి. ఈ స్కాంలో మన రాజకీయ నాయకులు, రక్షణ అధికారులతోపాటు కొందరు విదేశీయులు పీకల్లోతు మునిగారని వెల్లడైంది. స్వీడన్ ఆయుధాల సంస్థ ఏబీ బోఫోర్స్ నుంచి నాలుగు వందల 155 ఎంఎం శతఘ్నులు కొనుగోలు చేయటానికి రూ. 1,437 కోట్లతో ఒప్పందం కుదరగా,అందులో రూ. 64 కోట్లు చేతులు మారాయన్నది ప్రధాన ఆరోపణ. ఇందులో ఇటలీ వ్యాపారవేత్త అటావియో క్వత్రోచి, బోఫోర్స్‌కు ఏజెంట్‌గా వ్యవహరించిన విన్‌చద్దా, పారిశ్రామికవేత్తలు హిందూజా సోదరుల పేర్లు వెల్లడయ్యాయి. 'ది హిందూ' దినపత్రిక జర్నలిస్టు చిత్రా సుబ్రహ్మణ్యం ఈ కుంభ కోణంపై వరసబెట్టి రాసిన కథనాల పరంపరతో కాంగ్రెస్ ఇరకాటంలో పడింది. దీనికి తోడు బోఫోర్స్ సంస్థ ఎండీ మార్టిన్ ఆర్డ్‌బో రాసుకున్న డైరీలోని అంశాలు సైతం బట్టబయలయ్యాయి. దాదాపు పదిహేనేళ్లపాటు దర్యాప్తు పేరుతో సీబీఐ సాగించిందంతా ఒక ప్రహసనం. ఆ తంతు సాగుతుండగానే 1993లో క్వత్రోచి మన దేశం నుంచి చల్లగా జారుకున్నాడు. అతని బ్యాంకు ఖాతాల విషయమై సమాచారం కావాలంటూ భారత్ నుంచి వచ్చిన అభ్యర్థనను పట్టించుకోవాల్సిన పని లేదంటూ స్విట్జర్లాండ్ విదేశాంగ మంత్రికి అంతకు ఏడాదిముందు... అంటే 1992లో పీవీ నరసింహారావు ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా ఉన్న మాధవ్‌సిన్హ్ సోలంకీ ఉత్తరం అందజేశారు. ఇక 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ఏలుబడి మొదలయ్యాక దర్యాప్తు పూర్తిగా పడకేసింది. ఈ కేసుకు సంబంధించి కొత్త పాత్రధారులు తెరపైకొస్తున్నా, సరికొత్త వివరాలు వెల్లడవుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు. ఈలోగా నిందితుల్లో కొందరు మరణించారు. కనీసం బతికున్న క్వత్రోచి పైన అయినా దర్యాప్తు కొనసాగించమని 2005లో ఢిల్లీ హైకోర్టు చెప్పినా సీబీఐ ముందుకు కదలనే లేదు. వాస్తవానికి అంతకుముందు 2003లో మలేసియాలోనూ, ఆ తర్వాత 2007లో అర్జెంటీనా లోనూ క్వత్రోచి కదలికలు కనబడినా అరెస్టుకు ప్రయత్నించలేదు. సరిగదా... లండన్‌లోని క్వత్రోచి ఖాతాలకూ, ముడుపులకూ సంబంధం లేదంటూ ఆ ఖాతాల స్తంభనను రద్దు చేయించి, 2009లో 'వాంటెడ్' జాబితా నుంచి అతని పేరు తొలగింపజేయటంలో సీబీఐ అత్యుత్సాహం ప్రదర్శించింది. నిందితులుగా ఉన్న క్వత్రోచి, విన్ చద్దాలకు రూ. 41 కోట్లు అందాయని ఆదాయపన్ను విభాగం అప్పిలేట్ ట్రిబ్యునల్ నిర్ధారించి వారిద్దరూ ఆ ఆదాయంపై పన్ను కట్టాల్సిందేనని 2011లో తేల్చి చెప్పింది. వీరిద్దరికీ ఏఈ సర్వీసెస్ నుంచీ, స్వెన్‌స్కా అనే సంస్థ నుంచీ సొమ్ములు బదిలీ అయ్యా యని తెలిపింది. ఆ తర్వాతైనా సీబీఐ చేయాల్సింది చేయలేదు. ట్రిబ్యునల్ ఉత్తర్వులిచ్చిన మర్నాడే క్వత్రోచిని పట్టుకోవటం మావల్ల కాదని కోర్టులో ఆ సంస్థ చేతులెత్తేసింది. నిందితులందరిపై కేసుల ఉపసంహరణకు అనుమతించమని అది దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు అంగీకరించింది. కీలక నిందితుడు క్వత్రోచి 2013లో మరణించాడు. దీన్ని తిరగదోడేందుకు అనుమతించాలన్న సీబీఐ వినతిని సుప్రీంకోర్టు తీవ్ర జాప్యం చోటుచేసుకుందన్న కారణాన్ని చూపి 2018లో తోసిపుచ్చింది. రాజీవ్ గాంధీకి ఈ ముడుపుల వ్యవహారంతో సంబంధం లేదని 2004లో ఢిల్లీ హైకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది. కానీ ఆ తర్వాత కాలంలో దర్యాప్తు ఎందుకు నత్తనడకన సాగింది? ఎవరిని కాపాడటానికి ఆ సంస్థ తాపత్రయపడింది? ఒక స్విస్ బ్యాంక్‌లో 'మాంట్ బ్లాంక్' పేరిట ఉన్న ఖాతాలో బోఫోర్స్ ముడుపులున్నాయని తాము కనుగొన్నప్పుడు అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ఆగ్రహోదగ్రు డయ్యారని 'ఫెయిర్ ఫాక్స్' సారథి మైకేల్ హెర్ష్‌మాన్ 2017లో చెప్పిన మాటల్లో వాస్తవం ఎంత? ఇందులో వెలికితీయాల్సిన చేదు నిజాలు చాలానే ఉన్నాయని ఈ పరిణామాలు చూస్తే అర్థమవు తుంది. ఈసారైనా ఆ పని జరుగుతుందా అనేది వేచిచూడాలి.

## గోదాముల్లో అవకతవకలు జరిగితే సహించం: నాదెండ్ల



అమరావతి: స్టాక్ పాయింట్లుగా ఉన్న బఫర్ గోదాముల్లో ఎఐ సిసి కెమెరాల ఏర్పాటు చేశామని ఎపి పౌరసరఫరా శాఖ నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ బియ్యం స్మగ్లింగ్ పై ప్రత్యేక దర్యాప్తు బృందం పని చేస్తోందని అన్నారు. నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ.. 18 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసేలా గోదాములు ఉన్నాయని, ప్రైవేటు గోదాముల్లో జరుగుతున్న అవకతవకలు బయటపడ్డాయని చెప్పారు. మచిలీ పట్నంలోని జెఎస్ గోదాముల్లో స్టాక్ తగ్గిందని గుర్తించి, రూ. 1. 70 కోట్లు జరిమానా కూడా వేశామని తెలియజేశారు. మరో రూ. 1.67 కోట్లు జరిమానా కట్టాలని నోటీసులు కూడా జారీ చేశామన్నారు. బేతంచర్లలోని గోదాములో 637 మెట్రిక్ టన్నుల సరకు తగ్గినట్టు గుర్తించామని వివరించారు. వీరందరిపైనా క్రిమినల్ కేసులతో పాటు బ్లాక్ లిస్టులోనూ పెట్టామని, పిడిఎస్ గోదాములపై పౌరసరఫరా శాఖ చాలా సంస్కరణలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రతినెలా గోదాములను తనిఖీ చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో పెద్ద ఎత్తున పిడిఎస్ బియ్యం అక్రమాలు జరిగాయని, వీటన్నిటిపైనా ప్రక్షాలన చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## తమ పౌరులపైనే బాంబులు జారవిడిచిన వైమానిక దళం



సియోల్ : దక్షిణ కొరియా యుద్ధవిమానం గురువారం పొరపాటున తమ పౌరులపైనే బాంబులు జారవిడించింది. ఈ ఘటనలో ఎనిమిది మంది గాయపడినట్లు వైమానిక శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఉత్తర కొరియా సరిహద్దులోని పొచియాన్ నగరంలో, శిక్షణ సమయంలో ఈ ఘటన జరిగిందని అన్నారు. కెఎఫ్-16 యుద్ధవిమానం విడుదల చేసిన ఎంకె-82 బాంబులు ప్రమాదవశాత్తు కాల్పుల పరిధి వెలుపల పడటంతో పౌరులు గాయపడినట్లు వైమానిక దళం ఒక ప్రకటనలో తెలిపింది. ఎనిమిది మంది గాయపడగా, వారిలో ఇద్దరు సైనికులు ఉన్నారని పేర్కొంది. నలుగురు పౌరుల పరిస్థితి విషమంగా ఉందని, వారిలో థాయ్, మయన్మార్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నారని తెలిపింది. ప్రమాదానికి గల కారణం, పౌర నష్టంపై దర్యాప్తు చేసేందుకు ఒక కమిటీని నియమించినట్లు పేర్కొంది. ఆ యుద్ధ విమానం వైమానిక దళం, సైన్యంతో కలిసి నిర్వహించే సంయుక్త లైవ్ ఫైరింగ్ విన్యాసాల్లో పాల్గొందని తెలిపింది. ఈ ఘటనపై వైమానిక దళం ప్రజలకు క్షమాపణలు తెలిపింది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేసింది. పరిహారంతో పాటు ఇతర అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.

## ఉదయనిధి స్టాలిన్‌పై కొత్త కేసులు నమోదు చేయవద్దు



న్యూఢిల్లీ : సనాతన ధర్మంపై తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై కొత్త కేసులు నమోదు చేయవద్దని గురువారం సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కోర్టు అనుమతి లేకుండా తదుపరి కేసులు నమోదు చేయకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. అలాగే ఉదయనిధి స్టాలిన్‌కు అరెస్ట్ నుండి మధ్యంతర రక్షణను పొడిగించినట్లు ధర్మాసనం పేర్కొంది. సీనియర్ న్యాయవాదులు ఎ.ఎం.సింఘ్వీ, పి.విల్సన్‌లు ఉదయనిధి స్టాలిన్ తరపున వాదనలు వినిపించారు. బీహార్‌లో ఆయనపై కొత్త ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు కోర్టుకు తెలిపిన అనంతరం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఉప ముఖ్యమంత్రి హోదా కలిగిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటని మహారాష్ట్ర తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ కేసు హోదాపై తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయమని ధర్మాసనం పేర్కొంది.

## గాజాపై బెదిరింపులకు దిగిన ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులు ట్రంప్ గాజాపై బెదిరింపులకు దిగారు. మిగిలిన బందీలందరినీ విడుదల చేయకుంటే మీరు చచ్చినట్లేనని బుధవారం హమాస్ నేతలను బెదిరించారు. హమాస్ నేతలు గాజా విడిచి పారిపోవాలని అల్టిమేటం జారీ చేశారు. ట్రంప్ ప్రభుత్వం బిలియన్ డాలర్ల ఆయుధాలను వేగవంతం చేస్తున్నందున ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటిస్తూ.. పని పూర్తి చేయడానికి ఇజ్రాయిల్‌కు అవసరమైన ఆయుధాలను పంపుతామని పేర్కొన్నారు. బందీలందరినీ ఇప్పుడు విడుదల చేయండి. తరువాత కాదు. మీరు హత్యచేసిన వ్యక్తుల మృతదేహాలన్నింటినీ వెంటనే తిరిగి అప్పగించండి. లేకపోతే ఇక మీరు చచ్చినట్లే అని ట్రంప్ తన సోషల్‌మీడియా ఖాతా ట్రూత్‌లో పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన బందీలను కలిసిన తర్వాత ఈ ప్రకటన చేశారు. "ఇదే మీకు చివరి హెచ్చరిక. గాజాను వదిలి వెళ్లాల్సిన సమయం వచ్చింది" అని హమాస్ నేతలను బెదిరించారు. గాజా ప్రజల కోసం మంచి భవిష్యత్తు ఎదురుచూస్తోందని, కానీ మీరు బందీలను విడుదల చేయకుంటే గాజా అంతటా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. బందీలను విడుదల చేయకుంటే మీరు చచ్చినట్లే అని పేర్కొన్నారు. అక్టోబర్ 7 దాడిలో అదుపులోకి తీసుకున్న మిగిలిన బందీలను హమాస్ అప్పగించకపోతే మీరు ఊహించలేని పరిణామాలు ఉంటాయని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ హెచ్చరికల అనంతరం ట్రంప్ ప్రకటన వెలువడింది.



## పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా విడం సాయి కిషోర్ నేత ఏకగ్రీవంగా ఎన్నిక

సంస్థాన్ నారాయణపూర్, శుభోదయం న్యూస్ : మండల కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా విడం సాయి కిషోర్ నేత ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సాయి కిషోర్ మాట్లాడుతూ పద్మశాలి యువజన సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల బంధువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

# గురి తప్పకూడదు...




విలు విద్య పరీక్షకు సంబంధించి 'నీకేం కనబడుతోంది నాయనా' అని ద్రోణాచార్యుడు అడగ్గా 'నాకు చెట్టు కాదు.. దాని కొమ్మలు కాదు, పిట్ట కూడా కాదు.. పిట్టకన్ను మాత్రమే కనబడుతోంది గురు వర్యా' అని బదులిచ్చాడట అర్జునుడు. ఇప్పుడీ భారత కథకు, ప్రస్తుత రాజకీయాలకు ఎంతో సంబంధముంది. రాష్ట్రంలో తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక పట్టభద్రుల నియోజకవర్గం, మరో ఉపాధ్యాయ నియోజకవర్గంలో బీజేపీ, దాని మద్దతుదారులు గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకున్న ఆ పార్టీ, ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఎంపీ ఎన్నికలకు ముందు బీజేపీని నిలువరించేందుకోసం ఏర్పడ్డ ఇండియా బ్లాక్ కాషాయ పార్టీ సీట్లను తగ్గించగలిగినా, అధి కారంలోకి రావటాన్ని మాత్రం అడ్డుకోలేక పోయింది. ఆ తర్వాత వివిధ రాష్ట్రాల్లో ముఖ్యంగా ఢిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాలను చూశాం. ఆప్, కాంగ్రెస్‌లే ఆయా ఫలితాలకు పూర్తి బాధ్యత వహించాలనే విమర్శలు వెల్లువెత్తిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణ లోని రాజకీయ పరిస్థితులను సైతం నిశితంగా పరిశీలిస్తే' ఉత్తరాదిన తలెత్తిన వైఫల్య'మే ఇక్కడా స్పష్టమవుతోంది. కొద్ది నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ ప్రధాని మోడీని 'బడే భారు' అని పొగడటాన్ని పలువురు ఆక్షేపించారు. 'రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రానికి అనేక విషయాల్లో సంబంధాలుంటాయి, తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల గురించే నేను మోడీని అలా పొగడాల్సి వచ్చింది' అంటూ సీఎం సమర్థించుకోజూసినా ఆయనపై విమర్శలు ఆగలేదు. ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన సందర్భంగా మరోసారి అలాంటి వ్యాఖ్యలనే చేసిన రేవంత్ వ్యవహారశైలిపై ఇప్పుడు చర్చోపచర్చలు కొనసాగుతున్నాయి. 'మోడీ మంచోడే, ఆయన రాష్ట్రానికి మంచే చేయాలని చూస్తున్నారు, కానీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు' అంటూ వ్యాఖ్యానించటం ద్వారా మాజీ పీసీసీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి మరోసారి చర్చకు తెరలేపారు. దేశానికి ప్రమాదకరంగా పరిణమించిన బీజేపీని నిలువరించేందుకు, దాన్ని ఓడించేందుకు జాతీయ స్థాయిలో ఇండియా బ్లాక్, దాని భాగస్వామ్య పక్షాలు కృషిచేస్తున్న క్రమంలో ఆ బ్లాక్‌కు పెద్దన్న అయిన కాంగ్రెస్ సీఎంగా ఉన్న రేవంత్ ఇలాంటి కామెంట్లు చేయటం విస్మయాన్ని కలిగిస్తోంది. మోడీ మంచోడే అయితే, ఇక బీజేపీని వ్యతిరేకించాల్సిన పనేముంది? సీఎం చెప్పినట్టు రాష్ట్రానికి మంచి చేయాలనే తలంపే మోడీకి ఉంటే, విభజన హామీలు ఎందుకు అటకెక్కినట్టు? పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్ల నిధులిచ్చిన మోడీ తెలంగాణకు చిల్లిగవ్వ కూడా ఎందుకివ్వనట్టు? ఒకవేళ నిజంగా రాష్ట్రానికి మంచి చేయాలని మోడీ తలిస్తే కిషన్‌రెడ్డి అడ్డుకోగలరా? ఆపగలరా? అనే సూటి ప్రశ్నలకు సీఎం సమాధానం చెప్పాల్సి ఉంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లోగాని, ఇప్పటి ఎమ్మెల్సీ ఎన్నికల్లోగానీ ప్రతిపక్ష 'బీఆర్ఎస్ కోరుకున్నదే' జరిగిందనే విశ్లేషణలూ వచ్చాయి. కాంగ్రెస్‌పై కోపంతో ఎంపీ ఎన్నికల్లో అనేక సీట్లలో తన ఓటు బ్యాంకునంతటినీ గంపగుత్తగా 'కమలానికి' తాకట్టు పెట్టిందనే ఆరోపణలను కారు పార్టీ ఎదుర్కొన్నది. ఫలితాలు చూస్తే ఇది నిజమేననే సందేహాలు రాకమానవు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇదే వ్యూహాన్ని అనుసరించిన 'గులాబీ దళపతి' మూడు స్థానాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టకుండా 'కాషాయ పార్టీకి' ఎర్రతివాచీ పరిచారనే అభిప్రాయం నెలకొంది. రాష్ట్ర ప్రయోజనాలకు గోతులు తీస్తున్న బీజేపీ పట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అనుసరిస్తున్న ఈ రకమైన రాజకీయ విధానాలు తెలంగాణకు, ఇక్కడి ప్రజానీకానికి తీవ్ర ప్రమాదమని అభ్యుదయవాదులు, సామాజికవేత్తలు నెత్తీనోరు బాదు కుంటున్నారు. అయినా 'నేనోడినా ఫరవాలేదు, వాడు మాత్రం గెలవొద్దు' అనే పద్ధతుల్లో బీఆర్ఎస్ వ్యవహరిస్తుండటం శోచనీయం. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత సంక్లిష్టంగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణ కాంగ్రెస్‌ను ముందుండి నడిపిస్తున్న సీఎం చూపు 'మిగతా అంశాల చుట్టూ కాకుండా' పిట్ట కన్నులాంటి 'బీజేపీ'పైన్నే ఉండాలి. అలా లేకపోవటం వల్లే గులాబీ పార్టీ ఇక్కడ చతికిలబడిందనే నగసత్యాన్ని ఆయన మరువరాదు. అందు వల్ల రాష్ట్రాల హక్కులు, నిధులు, విధుల విషయంలో బీజేపీతోపాటు దానికి నేతృత్వం వహిస్తున్న 'బడే భారు'తో నిక్కచ్చిగా పోరాడితేనే ప్రజలకూ, ఆ పార్టీలకూ ప్రయోజనం తప్పితే ఇలా సన్నాయి నొక్కులతో ఫలితముండబోదని గుర్తించాలి.

# కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ తూట్లు



యుద్ధోన్మాదంతో కన్నూమిన్నూ కానకుండా ప్రవర్తిస్తున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సంధియత్నాలు రుచించడం లేదు. కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి అన్న చందంగా కాల్పుల విరమణ ఒప్పందానికి కొత్త భాష్యాలు చెబుతూ గాజాపై మరోసారి మారణహోమానికి పాల్పడేందుకు దారులు వెతుకుతున్నారు. మూడు దశల కాల్పుల విరమణ ఒప్పందంలో భాగమైన తొలి దశ శనివారంతో ముగియగా, సరిగ్గా ఒక రోజు ముందు ఆయన అడ్డం తిరిగి, రెండో దశ ఒప్పందంపై చర్చలను అయోమయంలోకి నెట్టివేశారు. తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందాన్ని రంజాన్ మాసం ముగిసేవరకూ కొనసాగించాలంటూ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. అంతేకాదు, రెండో దశ ఒప్పందంపై చర్చలు మొదలుపెట్టిన తొలి రోజునే హమాస్ తన వద్ద ఉన్న బందీల్లో సగం మందిని విడచిపెట్టాలని పట్టుబడుతున్నారు. హమాస్ అధీనంలో ఇప్పటికీ 59మంది బందీలు ఉన్నారు. వీరిలో 24మంది సజీవంగా ఉండగా, మిగిలిన 35మందిని ఏనాడో హమాస్ ఉగ్రవాదులు హతమార్చారు. ఆరువారాల మొదటి దశ కాల్పుల విరమణ మార్చి 1తో ముగిసింది. ఈలోగా గాజానుంచి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వైదొలగి, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చెట్టుకొకరు, పుట్టకొకరుగా తరలిపోయిన గాజావాసులు స్వస్థలాలకు తరలివచ్చేందుకు మార్గం సుగమం చేయాలన్నది ఇరువర్గాల మధ్య కుదిరిన ఒడంబడిక. అలాగే గాజాకు మానవతాసాయం పెంచాలన్నది కూడా ఒప్పందంలో ఒక భాగం. అయితే, ఇప్పటికీ గాజాలోని కొన్ని ప్రాంతాలనుంచి సైనిక దళాల ఉపసంహరణ చేపట్టకుండా నాన్చుడు ధోరణి కనబరుస్తున్న ఇజ్రాయెల్, మరికొంతకాలం గాజాను తమ అధీనంలో ఉంచుకునేందుకే ఈ ఎత్తుగడ వేసిందన్నది హమాస్ ఆరోపణ. తమ కొత్త ప్రతిపాదన అమలు దిశగా హమాస్ పై ఒత్తిడి పెంచేందుకు గాజాకు అందుతున్న మానవతాసాయాన్ని ఇజ్రాయెల్ ఎక్కడికక్కడ అడ్డుకుంటోంది. అంతేకాదు, గాజా-ఈజిప్ట్ సరిహద్దుల్లో మోహరించిన తమ సైన్యాన్ని వెనక్కు రప్పించే యోచనను విరమించుకుంటున్నట్లు కూడా ప్రకటించింది. ఈ పరిమాణం పట్ల ఐక్యరాజ్య సమితి సైతం ఆగ్రహం వెలిబుచ్చినా నెతన్యాహు ఖాతరు చేయడం లేదు. కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిన ఈ ఆరువారాల్లోనూ అందు కు ఇజ్రాయెల్ పూర్తిగా కట్టుబడిన దాఖలాలు కూడా లేవు. అనేక సందర్భాల్లో గాజాపై వైమానిక దాడులు జరపడం, స్వస్థలాలకు చేరుతున్న పాలస్తీనియన్లకు అడుగడుగునా అడ్డుపడటం వంటి అకృత్యాలకు పాల్పడుతూనే ఉంది. తమ తాజా ప్రతిపాదనకు అమెరికా మద్దతు ఉందని నెతన్యాహు చెప్పుకుంటున్నప్పటికీ, ఈ విషయంలో అగ్రరాజ్యం తన వైఖరిని ఇంకా స్పష్టం చేయలేదు. తనను తాను శాంతిదూతగా అభివర్ణించుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్.. ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ ఒప్పందం తాలూకు ఘనతను కూడా తన ఖాతాలో వేసుకున్నారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామాల పట్ల ఆయన వైఖరి ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారింది. మిత్రదేశాలతోనూ కోరి శత్రుత్వం కొని తెచ్చుకుంటున్న అగ్రరాజ్యాధినేత, తన చిరకాల మిత్రదేశం ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒడంబడికకు తూట్లు పొడుస్తుంటే సహిస్తారా లేక చీవాట్లు పెడతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. గాజాను స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేస్తామంటూ తెలివిమాలిన ప్రకటనలు చేస్తూ, గందరగోళాన్ని మరింత పెంచిపోషిస్తున్న ట్రంప్ మహాశయుడు కాల్పు ల విరమణకు కట్టుబడేలా ఇజ్రాయెల్ ను దారికి తెస్తే, శాంతికాముకుల ప్ర శంసలు పొందగలుగుతారనడంలో సందేహం లేదు. అయితే స్వప్రయోజనాలకు, స్వలాభాలకు మాత్రమే పెద్దపీట వేస్తున్న ట్రంప్ గాజావాసుల మనోభావాలను అర్థం చేసుకుంటారని, ఒప్పందానికి కట్టుబడేలా ఇజ్రాయెల్ మెడలు వంచుతారనీ ఆశించలేం. రష్యాతో యుద్ధానికి తెరదించేలా ఉక్రెయిన్ పై ఒత్తి డి తెచ్చి, పనిలో పనిగా ఆ దేశంలో అరుదైన ఖనిజాల వెలికితీత పనుల తాలూ కు కాంట్రాక్టును సాధించేందుకు ప్రయత్నించిన ట్రంప్.. ఇజ్రాయెల్‌తో కోరి విభేదాలు కొని తెచ్చుకునే అవకాశం లేదు. హమాస్ తో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్, గత ఏడాదిన్నర కాలంలో కొన్ని వేల కోట్ల రూపాయల ఆయుధాలను అమెరికానుంచి కొనుగోలు చేసిన సంగతి ఈ సందర్భంగా గమనార్హం. మరో విషయం ఏమిటంటే, గాజాలో శాశ్వత శాంతి కోసం చర్చలు జరుగుతు న్న ప్రస్తుత సమయంలో 300 కోట్ల డాలర్ల విలువైన ఆయుధ సంపత్తిని ఇజ్రాయెల్ కు విక్రయించేందుకు అమెరికా అంగీకరించడం తాజా పరిణామం.

# కొలువులపై కోటి ఆశలు




భారతదేశంలో మిగితా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, తెలంగాణ ఒక భావోద్వేగ రాష్ట్రం, కదిలిస్తే ఇక్కడ అమరవీరుల తల్లుల కన్నీళ్లు కన్పిస్తాయి. నీళ్లు, నిధుల కోసం నాయకులు కొట్లాడితే, కొలువులే కొలమానంగా తొలినుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువు వస్తదని, గొప్పగా బతుకుతామని విద్యార్థులు తమ జీవితాలను లెక్కచేయకుండా, ప్రాణాలను పణంగాపెడితే ఆ త్యాగల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి. అది వారి హక్కు కూడా. యేండ్లకేండ్లు కుటుంబాలకు దూరంగా, అర్ధాకలితో, 5 రూపాయల భోజనం చేస్తూ, అగ్గి పెట్టే అంత సైజు గదిలో ఉంటూ, అప్పులుచేస్తూ పోటీ పరీక్షలకు ప్రాణం పెట్టి చదివే నిరుద్యోగులు, తమ ఉద్యోగ కలలను సాకారం చేసుకోవాలనే పట్టుదలతో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశని, అసంతృప్తిని, ఆందోళనని, భయాన్ని, దయనీయస్థితిని అర్థం చేసుకొవాలి. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఉద్యోగాల భర్తీని వెంటనే అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలనీ నిరుద్యోగులంతా ప్రజాప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల ప్రభుత్వం అని చెప్పడం నిజంగా గొప్ప విషయం. ఇది నిరుద్యోగుల గౌరవాన్ని పెంచింది. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన 2 లక్షల ఉద్యోగాలు, చట్టబద్ధమైన జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలన్నీ శరవేగంగా భర్తీ చేసి కొత్త సంవత్సరంలో పకడ్బందీగ జాబ్ క్యాలెండరు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. టిజిపిఎస్‌సి ఛైర్మన్ పదవీకాలం పూర్తికాకముందే కొత్త ఛైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీ నుండి గ్రామీణ పేద విద్యార్థలకు విముక్తి కల్పించి, తల్లిదండ్రులకు లక్షల రూపాయల కోచింగ్ ఫీజుభారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లని ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందించాలి. కాంగ్రెస్ అగ్రనాయకుడైనా రాహుల్ గాంధీ అశోక్‌నగర్ వచ్చి నిరుద్యోగుల బాధలను కళ్లారాచూసి చలించిపోయి సంవత్సరం తిరిగేలోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీ, చట్టబద్ధమైన జాబ్ క్యాలెండరు, 25,000 టీచర్ ఉద్యోగాలతో మెగా డిఎస్‌సి, 4000 రూపాయల నిరుద్యోగ భృతి, పరీక్ష ఫీజులు వసూలు చేయమని, లైబ్రరీలని అభివృద్ధి చేస్తామని, పరీక్ష పరీక్షకి తగినంత సమయం అంటూ అనేక హామీలని ఆయన ఇచ్చారు. ఇగ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొలువుల పండగే అనుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కేవలం 12 వేల ఉద్యోగాలనే భర్తీ చేసిందని, 2 లక్షల ఉద్యోగాలని ఇంకా ఎప్పుడు భర్తీ చేస్తుందనే నిరాశలో నిరుద్యోగులు ఉన్నారు. నిరుద్యోగులంటే అంత చిన్నచూపా. అవమానకరంగా నిరుద్యోగుల జీవితాలని తీసిపడేయడం ఏ విధంగా ప్రజాప్రభుత్వ గౌరవాన్ని పెంచుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కొలువు వస్తదనీ అనుకున్న నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్టే. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదు, చదువుకున్న వారిని ఎల్లకాలం మోసం చేయలేరు. ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, ఖాళీ అయ్యే ముందు రోజు వరకే ఆ ఉద్యోగం భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వం ఇచ్చే వందల ఉద్యోగాలకి లక్షలాది నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఉంటాయి కాబట్టి ప్రభుత్వం ప్రయివేట్ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. తెలంగాణ బిడ్డలకి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు ప్రభుత్వం రాయితీలను, ప్రోత్సాహకాలను అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే నియామకాల కోసం కాబట్టి, ప్రయివేటు ఉద్యోగాలలో 75% ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. పరిశ్రమలకి కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి పరిశ్రమలకి అవసరమైనా సాంకేతిక నైపుణ్యాలని ప్రభుత్వమే అందించాలి. ప్రతి మండలంలో నైపుణ్య శిక్షణ కేంద్రాలని ఏర్పాటు చేయాలి. తెలంగాణ బిడ్డలకి ఉదారంగా రుణలని ప్రభుత్వం అందించినప్పుడే కొలువుల తెలంగాణ అవతరిస్తుంది.